నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

వాకర్స్‌కు ఓటు ప్రాధాన్యతపై చైతన్యం

అలరించిన కళాకారుల ఓటరు అవగాహన పాటలు

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి ఖిలా వరంగల్ గ్రౌండ్ (మైదానంలో) వాకింగ్ చేస్తున్న నగర వాసులకు స్వీప్ -2024 కార్యక్రమం లో భాగం గా బుధవారం మెప్మా కు చెందిన ఆర్ పి లు స్వయం సహాయక బంద సభ్యులు అధికారులు వాకర్లకు ఓటు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఖుష్ మహల్ నుండి ఖిలా వరంగల్ గ్రౌండ్ వరకు మెప్మా సిబ్బంది చే ఓటరు అవగాహ న ర్యాలీ కొనసాగింది, కళాకారులచే



ఆలపించిన ఓటరు చైతన్య పాటలు వాకర్ల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వరంగల్ (తూర్పు) నియోజకవర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయు ధం లాంటిదని 5 సం.లకు ఒకసారి జరిగే ఎన్నిక లు దేశ అభివద్ధికి దిశా నిర్దేశ్యం చేస్తాయని ప్రతి ఒక్కరు తాము మాత్రమే పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా ఇరుగుపొరుగు వారిని బంధువుల ను మిత్రులను శ్రేయోభిలాషులను భాగస్వాములను చేసి పోలింగ్ శాతం పెంచడానికి కషి చేయాల ని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో టిఎంసి రమేష్, సిఒలు శ్రీలత, రాజకుమార్, ప్రవీణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌కు 6 రోజులు సెలవు

నవతెలంగాణ కాశిబుగ్గ

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు రేపటి (శుక్రవారం) నుండి వరుసగా ఆరు రోజులపాటు సెలవులు ఉన్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి జి. రెడ్డి బుధవారం తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్ల ఆదేశాల మేరకు శుక్రవారం నుండి మంగళవారం వరకు (ఈనెల10వ తేదీ నుండి 14వ తేదీ వరకు) లోక్ సభ ఎన్నికల సందర్భంగా, బుధవారం (15వ తేదీ) వారాంతపు యార్డు బంద్ ఉంటుందని మొత్తం ఆరు రోజులపాటు వరుసగా మార్కెట్ యార్డు బందు ఉంటుందని తెలిపారు. కాబట్టి రైతు సోదరులు సెలవు దినాలలో తమ పంట ఉత్పత్తులను మార్కెటుకు తరలించి ఇబ్బందులు పడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరిగి ఈ నెల 16వ తేదీ (గురువారం) నుండి మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు తిరిగి పున: ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.



కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- హామీలు అమలు చేయకుండా ఓటేలా అడుగుతారు..?

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోస పూరిత హామీలిచ్చి గద్దెనెక్కిందని, ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఓట్లు ఎలా అడుగుతుంది నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు మద్దతుగా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు సర్వ శక్తులతో పని చేశానని తెలిపారు. ఎన్నికల సమయంలో 420మోసపూరిత హామీలను చెప్పి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ఓట్లు వేయమని ప్రజలను ఏ మొహం పెట్టుకొని అడుగుతారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ప్రజలకు కళ్యాణలక్ష్మి, రైతుబంధు,రైతు బీమా వంటి పథకాలు అర్హులైన వారందరికీ నిర్ణీత సమయంలో చేరవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలైనా నేటికీ ఏ ఒక్క పథకానికైనా ఇంతవరకు నిధులు విడుదల చేయలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా నర్సంపేటలో 450 పడకలతో జిల్లా ఆసుపత్రిని, మెడికల్ కాలేజీని మంజూరు చేయించానన్నారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత నర్సంపేటలో అరాచకాలు వసూళ్ల దందాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేటలో శాఖల వారీగా నాయకులు పంచుకొని అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇండ్లు నిర్మించుకొనే సామాన్యుడి నుండి రోడ్ల పక్కన వ్యాపారం చేసుకునే వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అధికార పార్టీ నాయకుల ఆగడలపై త్వరలో ప్రజలు తిరగబడతారున్నారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్, పాకాల ఆడిటోరియం వంటి ఎన్నో మెరుగైన వసతులను కల్పించామన్నారు. పాకాలకు గోదావరి నీళ్ల తీసుకువచ్చానన్నారు. తెలంగాణకు రక్షణ కేసీఆర్ అని, నియోజకవర్గం అభివద్ధిలో కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేసి మాలోతు కవితని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి,గుంటి కిషన్, గోనె యువరాజు, నాగిశెట్టి ప్రసాద్, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సుధీర్ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ బుధవారం 14వ డివిజన్ బాలాజీ నగర్, వినాయక నగర్‌లలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పత్రి రాజా పోశాలు, గంధం గోవింద్ మాట్లాడుతూ 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పస్తం రాజేష్, పర్శి సమ్మయ్య రాజేందర్, సతీష్, రాజు, నెహ్రు, విశ్వనాథం, అన్వర్ పాషా, షేక్ అహ్మద్, భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో బూత్ కమిటీ కన్వీనర్ కొత్తపల్లి యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నాయని, వారి కుట్రలను ప్రజలు తిప్పి కొట్టి, బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బూత్ కమిటీ కో కన్వీనర్ కట్ల నాగరాజు, సీనియర్ నాయకులు కొంగర సుదర్శన్, పొడిశెట్టి అశోక చారి, బొల్లె సాంబయ్య, ఆకుల రవీందర్, నాయిని కష్ణ, పల్లెపాటి రమేష్ రెడ్డి, ఆకుల వనజ, ఎండి యాకూబి, అన్నపూర్ణ, ప్రభావతి, రాజమణి, లక్ష్మీ, వసంత పాల్గొన్నారు.

19వ డివిజన్ లోని 74, 75, 76, 77, 92, 93, 94వ బూతులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ ఇంచార్జి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ సుదీర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్యాతం రంజిత్, బానోతు కిరణ్, రాజు, కిషోర్, రమేష్, చిరంజీవి, హరీష్, పాపయ్య రాజు కిరణ్, బాలు, వరుణ్, సమ్మక్క, హైమావతి, ప్రభాకర్, వినమాల, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ పర్వతగిరి మండల కేంద్రంలో ఎంపిటిసి మాడుగుల రాజు తదితరుల ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, మాజీ ఎంపిటిసి రాయపురం రమేశ్ మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య మాజీ ఉప సర్పంచ్ అదొండ బిక్షపతి మాజీ వార్డు సభ్యులు కంటేం ఏకాంతం నాగుల బాబు చిదురు తిరుపతి యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్, బోట్ల అఖిల్ నిఖిల్ అక్కల రాజు అక్కల బాషా బందారపు రంజిత్‌లు పాల్గొన్నారు.

పోడు, బీడు భూములకు పట్టాలు అందిస్తాం

- పోడు హక్కు పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్‌దే
- పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ
- నిలిచిపోయిన రోడ్ల పనులను పూర్తి చేస్తాం
- బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎంపీ ఎన్నికల ప్రచార సమావేశంలో ఎమ్మెల్యే దొంతి
- 200మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ఖానాపురం

ఇందిరమ్మ రాజ్యంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించే దిశగా సర్వే చేపించి అర్హులైన పోడు భూమి సాగుదారులకు హక్కు పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారిపేట గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ... మండలంలో మంగళవారిపేట గ్రామంలో పోడు భూములు సాగు చేసుకునే రైతులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. గిరిజనులకు, గిరిజనేతరులకు పోడు భూముల పట్టాలు అందించే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. ఎన్నికల నేపథ్యంలో మిగిలిన గ్యారెంటీ పథకాలు నిలిచిపోయాయని, ఎన్నికల అనంతరం రైతు రుణమాఫీ తో పాటు, ఆడబిడ్డలకు నెలకు 2500



రూపాయలు అందిస్తామని అన్నారు. గత పాలకులు అధికారంలో ఉండి రాజకీయ లబ్ధి కోసమే ఎన్నికల ముందు అక్కరకురాని జీవోలు తెచ్చి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టి ఆదిలోనే వదిలేసి, గహలక్ష్మి, దళిత బంధు పథకాలతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రజల అవసరాల రిత్యా వాటిని మళ్లీ పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. ఇందిరమ్మ పథకంలో ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా పథకాన్ని అమలు చేసి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా ఇంటి నిర్మాణానికి అందిస్తామని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు కనీస గిట్టుబాటు కూలి రూ.400 వచ్చే విధంగా చూస్తామని అన్నారు. ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంగళవారిపేట క్లస్టర్ గ్రామాల నుండి సుమారు 200మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ గూటికి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ఎంపీటీసీలు మూడు పూలు సింగ్, బిక్కిలింగమ్మ మురళి, బాల్యూరి విజాకర్ రావు, రాష్ట్ర నాయకులు మోహన్ లాల్, మహమ్మద్ నజీర్, ఎస్.కె ముస్తఫా, వల్లే శ్రీనివాస్, భాను ప్రసాద్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని కస్నా తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు బానోతు రవినాయక్, బానోతు బాలాజీ, మాజీ ఉప సర్పంచ్ తేజ వత్ తులసిరాం, మాజీ వార్డు మెంబర్ చెన్న రజిత, జరుపుల కౌసల్య,కో ఆప్షన్ మాలోత్ సుశీల భద్రుతో పాటు పలు కుటుంబాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కస్నాతండలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కాగా ఎమ్మెల్యే సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి , ఈదునూరి సాయి కష్ణ, తమ్మిశెట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సన్నద్ధం కావాలి

వరంగల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తి చేసి మే 13వ తేదీన ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సర్వసన్నదం కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పోలింగ్‌కు 72గంటల ముందు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు.

ప్రతి నియోజకవర్గంలో బీఎల్‌ఓల ద్వారా ఓటర్ల సమాచార స్లిపుల పంపిణీ పూర్తి కావాలన్నారు. 13వ తేదీన జరిగే ఎన్నికల నిర్వహణకు ఈనెల 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల్లో చేసే ఏర్పాట్లను అంశాల వారీగా ఈ సందర్భంగా రిట ర్నింగ్ అధికారి సమీక్షించారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ పార్కింగ్ ప్లాన్ ప్రణాళికబద్ధంగా ఉండాల న్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఓలతో కూడిన హెల్ప్ డెస్కను ఏర్పాటు చేయాలన్నారు. సెక్టోరల్



అధికారులు పోలింగ్కు ఒక రోజు ముందే క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో వసతులను చూసుకోవాలన్నారు. ప్రతి 20 పోలింగ్ కేంద్రానికి ఒక అధికారిని, అసెంబ్లీ సెగ్మెంట్ కు జిల్లా స్థాయి అధికారిని నియమించి, పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఓటర్ల నమోదు శాతం నివేదిక పంపించాలన్నారు. పోలింగ్ కు ఒకరోజు ముందు పోలింగ్ అధికారులు సిబ్బంది పోలి కేంద్రాలకు చేరుకునేలా చూడడం తో పాటు వారికి వేసవి దష్ట్యా తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యా రాణి, సహాయ రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, వెంకన్న, నారాయణ, వెంకటేష్, సీదమ్ దత్తు, మంగీలాల్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ పాల్గొ న్నారు.

ప్రయివేటు ఆసుపత్రుల్లో తనిఖీలు..

గర్భస్రావాలపై విచారణ

నవతెలంగాణ-నర్సంపేట

ప్రయివేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారుల బందం తనిఖీలు చేపట్టింది. పట్టణంలోని కరుణశ్రీ ఆసుపత్రిలో ఓ మహిళకు అకారణంగా ఆపరేషన్ చేశారనే ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల ప్రకారం పట్టణంలో ప్రయివేటు ఆసుపత్రులను డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ పీ. ప్రకాష్ బందంచే తనిఖీలు చేశారు. కరుణశ్రీ హాస్పిటల్‌లో ఒక మహిళ అధిక రక్తస్రావం అవడం వల్ల అబారస్, గర్భ సంచి తొలగించే ఆపరేషన్ చేశారు. ఈ విషయంపై ఆరా తీయగా ఆ గర్భిణీ స్త్రీకి సంబంధించిన కేసు వివరాలను పరిశీలించి వారికి నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది మాత్రమే సేవలందించాలని తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా అనుమతి లేని ఆసుపత్రులు నడిపిన అనుమతిలేని డాక్టర్లు వైద్యం చేసిన వారిపైన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నర్సంపేట న్యూరో హాస్పిటల్‌ను పరిశీలించగా అందులో ఉండాల్సిన డాక్టర్లు అందుబాటులో లేరు. ఇక్కడి డాక్టర్‌లకు బదులుగా మరొక డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలుసుకొన్నామని, సిబ్బంది ద్వారా హాస్పిటల్ మేనేజ్మెంట్ కు



నోటీసులు ఇచ్చామన్నారు. ఆసుపత్రుల లోపాల వివరాలను జిల్లా అధికారుల దష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జనని ఆసుపత్రినీ తనిఖీ చేయగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, అనవసరమైన భ్రూణ హత్యలు చేసినా, అనవసర సిజేరియన్ ఆపరేషన్లు చేసిన వారు శిక్షార్హులవుతారన్నారు. ఈ సందర్భంగా మాతా, శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డీ కంప్యూటర్ నాగరాజు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షానికి నేలమట్టమైన వరి పంటలు

నవతెలంగాణ-ఖానాపురం

మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి మబ్బులు కమ్ముకొని ఉరుములు మెరుపులు బలమైన ఈదురు గాలులతో కురిసిన వర్షానికి సుమారు 100ఎకరాలలో పంట పొలాలలో నేలమట్టమయ్యాయి. అకాల వర్షంతో పంట కోత దశలో నేలమట్టం కావడంతో ఆందోళనలో రైతన్నలు ఉండిపోయారు. పొలాలపై పంట నేలమట్టం కావడంతో నీరు నిల్వ ఉండి ధాన్యం మొలకెత్తి రైతులు నష్టపోయే ప్రమాదం వాటిల్లుతుంది. కోత దశలో వర్షం కారణంగా వరి కోత మిషన్లు సైతం పొలాలలో బురద కారణంగా కోత కోయలేని పరిస్థితి నెలకొన్నది. వరి కోతలు మొదలై వారం రోజులు కావస్తుండడంతో ముందుగా వరుసాగు చేసిన రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో కుప్పలుగా పోసి ఆరబెట్టారు. రాత్రి కురిసిన వర్షానికి రైతులు ఆందోళన చెంది పంట కల్లాలలో నేర్పిన ధాన్యాన్ని రాసులుగా పోసి ధాన్యాన్ని కాపాడుకునేందుకు పరదాలు కప్పుతున్నారు. ఆరుగాలం కష్టించిన రైతులకు పంట చివరి దశలో అకాల వర్షం తీరలేని బాధను మిగిల్చింది. గతేడాది కూడా మండలంలో కురిసిన వడగళ్ల వర్షానికి ఎంతోమంది రైతులు నష్టపోగా..ప్రభుత్వం వారికి ఆర్థికసాయం అందించింది. పాకాల ఆయకట్టు లైబందీ 100శాతం ప్రకటించడంతో మండలంలోని



అన్నదాతలు వరిసాగు వైపు మొగ్గు చూపి ఎక్కువ మొత్తంలో వరి సాగు చేశారు. ప్రస్తుతం వరకు కేవలం 10శాతం మాత్రమే కోతలు కోయగా... ఇంకా 90శాతం పొలాల్లో ఉండిపోయింది. వాతావరణం అనుకూలిస్తే తప్ప రైతులు బయటపడే పరిస్థితి లేకున్నట్లు ఉంది. ఏదేమైనాప్పటికీ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, తడిసిన ధాన్యాలు సైతం ఆంక్షలు విధించకుండా కొనుగోలు చేయాలని మండల రైతులు వేడుకుంటున్నారు.

ఈవీఎంలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంల పనితీరును బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కేంద్ర ఎన్నికల ప్రత్యేక అధికారి నవీన్ విద్ది పరిశీలించారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో గల ఈవీఎం మిషన్లు పరిశీలన నిమిత్తం జిల్లాకు చేరుకున్న నవీన్ బుధవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గోదాములలో ఉన్న వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కమిషనింగ్ సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను పాటించిన తీరును, లాక్ బుక్ రిజిస్టర్ డిటెక్టివ్ ఈవీఎంల ధ్రువీకరణ సింబల్ యూనిట్ రిజిస్టర్ సీల్ రిజిస్టర్ తదితర రిజిస్టర్ లను పరిశీలించి స్ట్రాంగ్ రూమ్ నిబంధనల మేరకు చేపడుతున్న భద్రతలను పరిశీలించిన నవీన్ సంతప్తి వ్యక్తం చేశారు. మార్కెట్ గోదాములలో హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, నాగేశ్వర రావు, విజయ్ సాగర్, డిప్యూటీ తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కడియం కావ్యను మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-గీసుగొండ

లోక్ సభ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఎంఏ పాషా అన్నారు. మండల కేంద్రంలో చుక్క మొగిలి ఆధ్వర్యంలో గీసుకొండ మండల సమితి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాషా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని ఓడించాలని అన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు తుంగలో తొక్కి మందు బస్తాలు, పురుగు మందులు, విత్తనాలపై సబ్సిడీ ఎత్తేశారని, రైతులు కోరిన గిట్టుబాటు ధర,రుణ విముక్తి చెయ్యడం పార్లమెంట్లో మూడు నీలి చట్టాలు తీసుకువచ్చి రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో కోట సారయ్య, చుక్క శోభ, వీరగోని ఉపేంద్ర, సారంపల్లి రత్నాకర్‌రెడ్డి, మడ్డి రాజారాం పాల్గొన్నారు.

పర్వతగిరి : ఈ నెల 13న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావులు అన్నారు. మండలంలోని రావూరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని వడ్లకొండలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ రంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బూత్ కన్వీనర్ పోకల శంకర్ ఆధ్వర్యంలో 260బూత్‌లో 40మంది మహిళలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని గోరుగుట్ట తండా,జగ్గు తండాలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్ స్థానిక నాయకులతో ఇంటింటి ప్రచారం చేశారు. జమాల్ పురం, సోమారం గ్రామాల్లో ఎంపిటిసి సరోజన, జున్ను కనకయ్యలు ప్రచారం చేశారు. మండలం లోని గుంటూరుపల్లి లో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు యాకూబ్ పాషా,నాయకులు అక్బర్ పాషా,భూషయ్య లో ఆధ్వర్యం ఇంటింటి ప్రచారం చేశారు. శ్రీనగర్‌లో గ్రామ పార్టీ అధ్యక్షుడు గరికపాటి రామారావు, ఏనుగల్ లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సువర్ణ, దౌలత్ నగర్‌లో గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యమంలో ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : చేయి అందిస్తూ.. చేతి గుర్తును మరువద్దంటూ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, క్లస్టర్ ఇన్చార్జులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మండల కార్యదర్శి మంచాల సదయ్య, బొంత శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం మండల పరిధిలోని పాత మొగ్దుంపురం, జోజిపేట, పాపయ్యపేట, అక్కల్ చెడ గ్రామాలలో ఉపాధి హామీల కూలీల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలతో విస్తతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీర్ ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్ను మాస వీరస్వామి, కంచ ప్రభాకర్, మాజీ సర్పంచ్ నన్ను మాస కరుణాకర్, ఎంపిటిసి ఈర్య ,మంచిక సదయ్య, కట్లూరి లక్ష్మణ చారి, మేకల పెద్ద స్వామి, చిన్న స్వామి, పాషా, బొత్త, కళాధర్, గంగయ్య పాల్గొన్నారు.



ప్రజ్వల్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం వరంగల్ ఆధ్వర్యంలో బుధవారం శరత్ మాక్స్ విజన్ హనుమకొండ సహకారంతో పర్వతగిరి,పెద్ద తండాలలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కంటిచూపు సమస్యతో బాధపడుతున్న సుమారు 150మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. వీరిలో తీవ్రమైన కంటిచూపు సమస్యతో బాధపడుతున్నవారికి శరత్ మాక్స్ విజన్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయనున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో కోఆర్డినేటర్స్ గుంశావలి, సాగర్, శ్రీజ, ఆప్తోమాజీ అనూష, ఆప్తోమాజి ఊర్మిళ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, మరియు ప్రజ్వల్ కార్యకర్తలు సుజాత, వెంకన్న, స్కైలాబ్ బాబు, యాకయ్య ,బద్రు నాయక్, శ్రీనివాస్, వేణు, వెంకటలక్ష్మి ,మౌనిక, కోమల, మమత, ఐషా తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం

- నేలరాలిన మామిడి
- తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యం
- ఎట్టకేలకు చల్లబడిన వాతావరణం





నవతెలంగాణ-నడికూడ

భగభగ మండే ఎండలతో ఉన్న వాతావరణం.. అంతలోనే గాలిదుమారం, ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో ఒక్కసారిగా చల్లబడింది. దీంతో కొద్దిరోజులుగా ఎండవేడితో ఉక్కిరిబిక్కిరైన వృద్ధులు, పిల్లలు ఊపిరి పిల్చుకున్నారు.

నడికూడ మండలంలోనీ పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి పెద్దఎత్తున గాలి దుమారంతో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. తీవ్రంగా వీచిన గాలులవల్ల పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఫలితంగా కరెంట్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. నడికూడ, కౌకొండ, సర్వాపూర్ చౌటుపర్తి, ధర్మారం గ్రామాల్లో మామిడి రైతులు చేతి కందిన పంట నేల రాలడంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

మామిడి రైతు గంధసిరి నవీన్ లక్షల్లో పెట్టుబడి పెట్టి చేతి కింద పంట నేల రాలడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరిగింది, రైతులు మొక్కజొన్న, వరి పంట కోసి కుప్పలు పోసి విక్రయించే సమయానికి అకాల వర్షంతో తడిసి ముద్దయ్యాయి. తడిసిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

సింబల్ లోడింగ్ యూనిట్లు భద్రం : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సింబల్ లోడింగ్ యూనిట్ స్టోరేజ్ రూమ్‌లో సింబల్ లోడింగ్ యూనిట్లను బుధవారం భద్రపరిచారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెండో దశ ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు సింబల్ లోడింగ్ యూనిట్లను వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీలకు సంబంధించి, పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతినిధులు, ఈసీఐఎల్ ఇంజనీర్ల సమక్షంలో కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎస్ఎల్‌యూ స్టోరేజ్ రూమ్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఈవీఎంల ప్రత్యేక అధికారి న వీన్ దిడ్డి, ఇతర అధికారుల సమక్షంలో వాటిని భద్రపరిచారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, డీటీ జన్ను శ్యాంకు మార్, ఈసీఐఎల్ ఇంజనీర్ కొయ్యడ శ్రవణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధికూలీ మృతి

నవతెలంగాణ-ధర్మసాగర్



ఉపాధిహామీ పథకం కింద రాపాకపల్లి గ్రామంలో పనులు చేస్తున్న కూలీ ఆకస్మికంగా గుండెపోటుతో పని ప్రదేశంలో మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాపాకపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి గట్టస్వామి (50) బుధవారం గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులకు హాజరై పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో పనిచేసే ప్రదేశంలో గుండె నొప్పితో ఒక్కసారిగా కుప్పకూలడంతో ఆందోళన చెందిన తోటి కూలీలు, ఉపాధి హామీ సిబ్బంది 108కు సమాచారం అందించారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్న గట్టస్వామికి ఈజీఎస్ సిబ్బంది, కూలీలు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన గట్టస్వామి మృతితో కుటుంబం వీధినపడిందని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా ఉపాధి కూలీలు, గ్రామస్తులు అధికారులు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో అనిల్ కుమార్ ఉపాధి హామీ సిబ్బంది, కూలీలను పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సంపత్, జె ఈ శ్రీనివాస్, టీఏ కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, మేట్ ప్రసన్నకుమారి, పంచాయతీ కార్యదర్శులు ఆకారపు సురేష్, మల్లేశం, సుధాకర్, గ్రామస్తులు వినోద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-దామెర



కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన దామెర మండలం దుర్గంపేటకు చెందిన చల్‌పూరి చంద్రయ్య, మోతే శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజశేఖర్‌లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ సమక్షంలో బుధవారం తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచి పోవడంతో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల మోసాన్ని కూడా ప్రజలకు గుర్తు చేయాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్లమెంటు అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండలంలోని పత్తిపాకలో బుధవారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారం చేపట్టిన 100 రోజుల్లోపే అమలు చేసిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలే తమ ఓట్లతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఇంటింటికి వెళ్లి కావ్యకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు చిట్టిరెడ్డి జంగారెడ్డి, ఎండి వలీ హైదర్, దుబాసి కృష్ణమూర్తి, పెద్దిరెడ్డిరాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండుటెండలో పెన్షన్ కోసం వృద్ధుల పడిగాపులు

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పింఛన్లకోసం పెన్షన్ లబ్ది దారులు మండుటెండను సైతం లెక్కచేయకుండా క్యూ లైన్‌లో నిలబడగా బుధవారం 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. మండలంలోని తహరాపూర్ గ్రామంలో ఆసరాపెన్షన్ పథకంలో వద్దులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీతా కార్మికులు, బీడీ కార్మికులు మొత్తంగా 570 మంది పింఛన్దారులు లబ్ది పొందుతున్నారు. ఈనెల 7 నుండి ఆసరా పింఛన్లను పోస్ట్ ఆఫీస్‌లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాయి పింఛన్లను పంపిణీ చేస్తున్నాడు. పింఛన్ల పంపిణీ విషయం తెలుసుకున్న పింఛన్దారులు బుధవారం ఉదయం నుండి పోస్ట్ ఆఫీస్ ముందు క్యూ లైన్ లో నిలబడ్డారు. మండు వేసవిలో సైతం లెక్కచేయకుండా క్యూ లైన్ లో నిలబడగా బిపిఎం పింఛన్దారులకు పింఛన్లను అందజేశారు.

వృద్ధాప్యంలో పింఛన్ కోసం వచ్చే లబ్ధిదారులకు కనీసం నీడ వసతి, తాగునీటి వసతి కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ-హనుమకొండ

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విభజన హామీలు నెరవేర్చని బీజేపీకి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి వరంగల్ పార్లమెంటు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వరంగల్ బీఆర్ఎస్ నాయకులు దాస్యం వినయ్‌భాస్కర్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నన్నపనేని నరేందర్ బండా ప్రకాష్‌లు అన్నారు. బుధవారం హనుమకొండ బాలస ముద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. వరంగల్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా కేవలం ఓట్ల కోసమే ప్రధాన మంత్రి మోడీ వరంగల్‌కు వచ్చారని ఇన్నేళ్లు అభివృద్ధి జరగకపోవడం బీజేపీ, కాంగ్రెస్‌లు చేసిన నిర్లక్ష్యమేనన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని విభజన హామీలు నెరవేర్చలేదని, ట్రైబల్ యూనివర్సిటీ ఓపెన్ కాలేదని, బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతం పట్ల వివక్షత చూపిస్తుందని ఆరోపించారు. అయ్యో రేవంత్ రెడ్డి అరూరి రమేష్‌ను మేము బీజేపీలోకి పంపిస్తే మరి కడియం శ్రీహరిని కూడా మేమే కాంగ్రెస్‌లోకి పంపామని చెప్పాలన్నారు. సుధీర్‌కుమార్ గెలిస్తే భద్రకాళి, వేయిస్తంభాల ఆలయానికి నిధులు మంజూరవుతాయన్నారు. అరూరి రమేష్, ఉద్యమకారుడు సుధీర్ కుమార్‌కు మధ్యనే యుద్ధం జరుగుతుందని అన్నిసర్వేలు కూడా సుదీర్ కుమార్ గెలుపుఖాయం అని చెబుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ టికెట్ రాకేష్‌రెడ్డికి కేటాయించడంపై అధిష్టానం నిర్ణయంపై మేము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ రేవంత్ సీఎం స్థాయిలో మాట్లాడే వ్యక్తి కాదని మూడు నెలల్లో ప్రజల తిరస్కరణకు గురైన వ్యక్తి నిన్న రాత్రి చోటా బాయ్, వచ్చారు..ఈరోజు బడా బా య్ వరంగల్ కు వచ్చారని ఎద్దేవా చేశారు. ఒక డమ్మీ ముఖ్యమంత్రి నువ్వు..ఒక ఉద్యమకారుడిని నేను వరంగల్ ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఒక చారిత్రాత్మకమైన తీర్పిస్తారని నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు.

విభజన హామీలు నెరవేర్చని మోడీని చిత్తుగా ఓడించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ



తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో చట్ట ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చని ప్రధాని మోడీకి రాబోయే ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ సిపిఎం పార్టీ కార్యాలయంలో బొట్ల చక్రపాణి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన విభజన హామీలతోపాటు ఏ ఒక్క హామీ కూడా బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కేంద్రం చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక నవోదయ పాఠశాలను స్థాపించాలని ఉన్న ఒక్క నవోదయ పాఠశాలను కూడా రాష్ట్రానికి ఇవ్వలేదని ఒక మెడికల్ కాలేజీ కూడా రాష్ట్రంలో నెలకొల్పి లేదని రాష్ట్రంపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆవేదనవ్యక్తం చేశారు. స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని ముఖ్యమంత్రులను కూడా జైల్లో వేసి బెయిల్ రాకుండా అడ్డుపడుతున్నారని.

రాజ్యాంగ సంస్థలను కూడా తన జేబు సంస్థల వాడుకుని తమకు ఎదురు తిరిగిన వారిని ఈ డి, సిబిఐటీల పేరుతో దాడులు చేసి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. తమకు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న బిజెపికి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ సభలో మోడీ అన్ని అబద్ధాలే ఆడాడని ప్రధానమంత్రి స్థాయిలో ఉండి ఇంత దిగజారిన వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. మూడోసారి మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం అంతరించిపోతుందని ఏ ఒక్క ప్రతిపక్ష నాయకులను బయట తిరగనివ్వరని బిజెపిని ఓడించాలంటే ప్రజలందరూ పార్టీలకతీతంగా ఒకటై బిజెపిని ఓడించాలని చక్రపాణి ప్రజలకు పిలుపునిచ్చారు.

వరంగల్‌కు ఏం ఒరగబెట్టారని బీజేపీకి ఓటు వేయాలి



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్‌లో జరిగిన బీజేపీ ఎన్నికల సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విభజన హామీల అమలుపై నోరు విప్పకుండా మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గడిచిన పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. నేడు పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, తెలంగాణలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ గురించి మోడీ నోరు విప్పలేదన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలోనే నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ధరలు ఆకాశాన్నంటి సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రజలకు పంచుతామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన హామీలను తుంగలో తొక్కి నేడు మతం, కులాల పేరుతో ఓట్లు దండుకుని మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, నాయకులు ఆదరి శ్రీనివాస్, మద్దెలఎల్లేష్, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లతోనే బుద్ధి చెప్పాలి : ఎంపీపీ తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓట్లతోనే తగిన బుద్ధి చెప్పాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ఆరేపల్లి, హుస్సేన్‌పల్లి గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రబి సీజన్లో వరి ధాన్యం అధిక విస్తీర్ణంలో పండిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు వచ్చి ధాన్యం దిగుమతి తగ్గిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు భరోసా, పెంచిన ఆసరా పింఛన్లు ఇవ్వకుండా ప్రభుత్వం మాటలతోనే కాలయాపన చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాల అమలుతో రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, నాయకులు మారేపల్లి మోహన్, కరన్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు రావు పాల్గొన్నారు.

అవకాశవాది కడియం శ్రీహరి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కడియం శ్రీహరి అవకాశవాది అని వరంగల్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి గాదపాక అనిల్ అన్నారు. బుధవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిల్ మాట్లాడుతూ కడియం శ్రీహరి పదవులు ఎక్కడుంటే అక్కడే ఉంటాడు అవకాశాల కోసం ఎంతకైనా దిగజారే వ్యక్తి కడియం శ్రీహరి అని ఎద్దేవా చేశారు. ఒకసారి తనకు అవకాశం కల్పిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. తన గుర్తు బ్యాట్ గుర్తు అని ప్రజలందరూ గుర్తుంచుకొని ఈ నెల 13న తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసాని ప్రదీప్, చెన్నూరి సాయి, రవి, కిరణ్, చరణ్, అఖిల్, మహేష్, సురేష్, హరీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్టా రఘుపాల్ రెడ్డి నియామకం


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్ట రఘుపాల్‌రెడ్డి నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కట్ట రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి, జిల్లా నాయకులకు, నా నియామకానికి సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

డాక్టర్ కావ్యను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఐనవోలు



లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని కొండపర్తిలో డాక్టర్ కావ్య గెలుపు కొరకు మహిళా ఓటరు చైతన్య కార్యక్రమాన్ని తమ్మడపల్లి సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి మహిళా ఓటర్లనుద్దేశించి మాట్లాడారు. కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభావతి రెడ్డి, కట్కూరి పరమేష్, వరంగంటి కమలాకర్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ మందల నరసింహారెడ్డి బూత్ ఇన్చార్జులు బుర్ర కబీర్దాస్ బిల్లా రణధీర్ రెడ్డి,కట్కూరి రమేష్, కట్కూరి ఇంద్రసేన, మెరుగు రాధిక, శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండల కేంద్రం భీమదేవరపల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది చేరాల వెంకటయ్య కు చెందిన దుక్కిటెద్దులు వ్యవసాయ పొలంలో మేతమేస్తున్నాయి. ఒక ఎద్దుపై పిడుగు పడగా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ రూ.50 వేల ఉంటుందని రోధిస్తూ వెంకటయ్య తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఉద్యోగి ఉన్నతిలో నిజాయితీ, సమయపాలనే ప్రధానం

- కార్యనిర్వహణలో ప్రతీ ఉద్యోగి తమదైన ముద్ర
- కేయూ వైస్‌ఛాన్స్‌లర్ తాటికొండ రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉద్యోగి ఉన్నతిలో నిజాయితీ, సమయపాలన, పనిపై భక్తి మాత్రమే ప్రధాన భూమిక వహిస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ తాటకొండ రమేష్ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ విరమణ సహజం అని, తన ఉద్యోగ సమయంలో ఉద్యోగి ప్రదర్శించిన నిజాయితీ, సమయపాలన, పనిపై భక్తి మాత్రమే తరువాత ఉద్యోగులు గుర్తుంచుకుంటారన్నారు. ఉద్యోగి తన పదవీకాలంలో తాను చేసిన మంచి పనులు, పనిపై పెట్టిన శ్రద్ధ ఇవి మాత్రమే గీటురాయిగా ఉంటాయని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం మంచి జీవన విధానం, ఆర్థిక క్రమశిక్షణ, సానుకూల వాతావరణం ఏర్పాటు చేసుకోవటం ద్వారా తదుపరి జీవితాన్ని కొనసాగించవచ్చునన్నారు.

హోదాతో సంబంధం లేకుండా ఉద్యోగ విరమణ చెందిన ప్రతి ఉద్యోగి తమతమ విభాగంలో, సెక్షన్‌లో, కార్యాలయంలో తమదంటూ ఒక ప్రత్యకమైన ముద్రను వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రిజిస్ట్రార్ టీ. శ్రీనివాసరావు, బోధనా సిబ్బంది చరిత్ర విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య కే.విజయబాబు, డాక్టర్ టి.సుమతి, ఉమామహేశ్వరి, కే.రాజిరెడ్డి, తెలుగు విభాగ సీనియర్ బన్న అయిలయ్య, బోధనేతర సిబ్బంది లో పరీక్షల విభాగ సూపరింటెండెంట్ ఆర్.అరుణ, పీఆర్ఓ డాక్టర్ పృథ్వీరాజ్‌లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- మండల ఎన్నికల ప్రత్యేక అధికారి సంజీవరావు

నవతెలంగాణ-శాయంపేట



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మండల పరిధిలోని 42 పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎన్నికల మండల ప్రత్యేక అధికారి సంజీవరావు అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో బుధవారం ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, ర్యాంపు ఏర్పాటు చేయాలని, ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి త్రాగునీటి వసతి సమకూర్చాలని, ఎండవేడిని తట్టుకోవడానికి టెంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు హాజరవుతున్న సిబ్బందికి భోజన వసతి, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలనిన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సుభాషిణి, పంచాయతీ కార్యదర్శులు, బూత్ లెవల్ అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

10న గౌతమ్ జూనియర్ కళాశాల ప్రతిభా పరీక్ష

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని గౌతమ్ జూనియర్ కళాశాలలో ఈనెల 10న మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల యాజమాన్యం బుధవారం తెలిపింది. ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 15 మంది విద్యార్థులకు రూ.20లక్షల మెరిట్ స్కాలర్షిప్ అందజేస్తున్నట్లు వారు తెలిపారు. మొదటి 5 ర్యాంకుల సాధించిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ ప్రైమ్ బ్యాచ్‌లో , తర్వాత 5 ర్యాంకులు సాధించిన వారికి ఇంటర్, ఎంసెట్ లియోబ్యాచ్, ఆ తర్వాత 5ర్యాంకులు సాధించివారికి ఇంటర్ జనరల్ బ్యాచ్‌లో ఉచిత విద్య, వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. మే 10న ఉదయం 9 గంటల లోపు 10వ తరగతి హాల్ టికెట్‌తోపాటు ఆధార్ జిరాక్స్ కళాశాల కార్యాలయంలో అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. 93934 44808, 7995424666కు వాట్సాప్ చేసి రిజిస్ట్రేషన్ చేయించు కోవా లని కోరారు. భీమారంలోని ఎస్వీఎస్ ఇంజనీరింగ్ కళాశాల పక్కనున్న గౌతమ్ జూనియర్ కళాశాల, ఔటర్ రింగ్‌రోడ్డుకు దగ్గరగా ఉన్న పలివేల్పులలోని గౌతమ్ జూనియర్ కళాశాలల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రవాణా శాఖ, సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 56వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పంచముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానం గద్దల బండ కొప్పూరు-జగన్నాథ్‌పూర్‌గుట్టపై అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సుక్కిన సంతాజీ, టిపిసిసి సభ్యులు అశోక్‌రెడ్డి, గోలి నాగేశ్వరరావు, శీలం అనిల్‌కుమార్, శనిగరపు సాహు, ముప్పు శ్రీనివాస్, పెంద్యాల భాస్కర్, జగదీశ్వర్, పాక రమేష్, గోడిశాల రాజయ్య గౌడ్, కదారి సురేందర్, కోరే పున్నం, కల్లెపు రాము, అంబాల స్వామి, డాక్టర్ రమేష్ బాబు, శనిగరపు స్వరూప వెంకటేష్‌లు ప్రత్యేక పూజలు చేశారు.

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో యువకుల చేరిక

ఎల్కతుర్తి : మండలంలోని తిమ్మాపూర్‌కు వడ్లకొండ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ యువ నాయకులు పొన్నం అనూప్ సమక్షంలో యువకులు పెద్దఎత్తున కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి అనూప్ ఆహ్వానిచ్చారు. ఈ సందర్భంగా అనూప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం రవి తేజ, తాళ్లపల్లి దిలీప్,గూడెం దినేష్, గూడెం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
గురువారం | మే 9, 2024 | www.navatelangana.com

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ దంపతులు

చల్లా ఉమా సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వైస్ ఎంపిపి, తాటికొండ మాజీ సర్పంచ్ దంపతులు చల్లా ఉమా సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీ కనకదుర్గ పరమేశ్వరి ఆలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం అలంకరణ కలశారాధన, మండపారాధన హవణం, మహా పూర్ణాహుతి సంప్రోక్షణ, హెూమం, ఆశీర్వచనం ఆరేగింపు, తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులకు రూ.10వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సానాది రాజు, పండుగ రాజేశ్వర్, బుచ్చయ్య, పర్శ రాజు, పండుగ కనుకయ్య రవి, ఉప్పలయ్య, మారబోయిన ఎల్లస్వామి, పండుగ సత్తయ్య,అక్కనపల్లి రాములు, దామెర రాంబాబు, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు జీడికంటి వరుణాచార్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపు ఖాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



కడియం కావ్య గెలుపు ఖాయమని 110 బూత్ కమిటీ నాయకులు జీడి రామచంద్రం, పెసరు సారయ్య అన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపును కాంక్షిస్తూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ప్రోత్సాహంతో కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖలీం, రాజారపు ఏలియా, నీరటి కరుణాకర్, రమ, విజయ, గట్టు రజిత, పుష్ప, సరోజన తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-డెస్క్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బమ్మెర, గూడూరు గ్రామాల్లో ఆయా గ్రామాఅధ్యక్షులు బత్తిని సురేష్, బెల్లీ దేవేందర్‌లో అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడారు. బిజెపి, బీఆర్ఎస్ నాయకుల విమర్శలను కాంగ్రెస్ నాయకులు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. పదేళ్లగా దేశాన్ని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు. బిజెపి అభ్యర్థి భూ బకాసురుడని, భూములను ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నాడని, కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని రిజర్వేషన్లను రక్షించుకునేందుకు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బిజెపికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం బమ్మెర, మల్లంపల్లి, కిష్టాపురం తండా, గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిపిఎం మండల నాయకులు సోమ సత్యం, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమీర్ షెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో బుధవారం 45 మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి పార్టీ కార్యాలయంలో కడువ కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌లోకి చేరిన ప్రతి ఒకరికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీకి అన్ని విధాలుగా సహకరించి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, ఉపాధ్యక్షుడు మంచినీళ్ల సురేష్, మాజీ సర్పంచ్ గొలుసులు రామరాజు, గౌడ సంఘం జిల్లా నాయకులు జొన్నగొని శ్రీనివాస్,అంకం ఆనందం, మిండ్లపురం యాదగిరి, బస్సా జన్నమ, మంచినీళ్ల రమేష్,మిండ్లపురం రాజు, యూత్ అధ్యక్షుడు అంకం రాజు, అనూప్, గోరంతల వీరన్న, గాలి ఐలయ్య, పలుచనీ రమేష్, లుకా, కిష్టయ్య, వెంకటేష్, గాలి రాజు, వెంకట స్వామి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు జనగామ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా బుధవారం ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు సిద్ధులు, భైరగోని చంద్రం, నాయకులు నర్సింగరావు, బడికె కృష్ణస్వామి, చిర్ర సత్యనారాయణ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర తదితరులు పాల్గొన్నారు. అలాగే అడవికేశపురం, వెంకిర్యాల తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.పసరమడ్ల గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

- అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఆర్డీఓ డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులను అసిస్టెంట్ ఎన్నికలఅధికారి, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న ఆదేశించారు. డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అలాగే వయోవృద్ధులకోసం వీల్‌చైర్ ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలని పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఉమాదేవి, డిటి విజయ్ కుమార్, రాజేష్ కుమార్, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.



బీఎన్ఆర్‌కేఎస్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలో బీఎస్ఆర్‌కెఎస్ భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికుల సంఘం కామల్ల ఐలన్న పిలుపుమేరకు గ్రామకమిటీలు వేశారు. బుధవారం లింగాలగణపురం బీఎస్ఆర్‌కేస్ నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు కుంటి భీమయ్య, అధ్యక్షులు పేట నరేష్, పాలసెంటర్ ఉపాధ్యక్షులు జాగిలాపురం ఉప్పలయ్య, ఎండి గౌస్, కార్యదర్శి గట్టగల సురేష్, కోశాధికారి ఆకుల లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి పేట చిన్నరాజు, కార్యవర్గ సభ్యులు బోయిని ఉప్పలయ్య, గట్టగల బంగారి, బండ వీరస్వామి, కడకంచ రాములులను నియమించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు, మాజీఅధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడి గేదె మృతి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి నర్ర సోమనారి రైతు పాడి గేదె పిడుగుపాటుకు మృతి చెందింది. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని రైతు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.



సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి...

జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపు

నవతెలంగాణ-డెస్క్



భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ జనగామ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ కోరారు.బుధవారం నర్మెట్ట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, సీపీఎం నాయకులు నర్సింహులు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం, ఉపాధి హామీ పని ప్రదేశాలలో ఉపాధి కూలీలను కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాస్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశపెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే బీజేపీ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సిఏఏ, పౌరసత్వరద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యాకాషాయికరణ, ఇడి, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకో వడం, మేధావులను జైల్లల్లో పెట్టడంలాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. నల్ల డబ్బును బయటికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతిఒక్కరికి 15లక్షలు జమ చేస్తామని చెప్పిందన్నారు. ఆమాట ఎక్కడికి పోయిందోనన్నారు. మరోవైపు బిజెపి అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ రూపంలో 1600 కోట్ల రూపాయల అవినీతి జరిగితే 800 కోట్ల రూపాయలు బిజెపికి పార్టీకి చేరాయన్నారు. ఈ ఎలెక్ట్రోల్ బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సిపిఎం పోరాడిందన్నారు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. ప్రజాసమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చందు, మహేష్, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్‌ను గెలిపించాలని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల ప్రచార సభ బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, భూక్య చందునాయక్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమన్న, మండల కమిటీ సభ్యులు మిన్నెలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్ రెడ్డి, భైరకొన్ని బలరాములు, ఎడబోయిన రవీందర్ రెడ్డి, రామాగల్ అశోక్, శాఖ కార్యదర్శిలు రాములు, సుధాకర్, అయిలయ్య, పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





ఓటు వజ్రాయుధం - ప్రాథమిక హక్కు

- 10 వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఈనెల 10న గ్రామ గ్రామాలలో, వాడ వాడలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యం చేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు, భారీ ఎత్తున ఫ్లకార్డ్స్‌తో యువజన, మహిళ సంఘాలను పాల్గొనే లాగా చేస్తూ విస్తృతంగా ర్యాలీలు తీయనున్నట్లు, ఎన్నికల పర్వం-దేశానికే గర్వం, ఓటు హక్కు-నా జన్మహక్కు, ఓటు వజ్రాయుధం వంటి నినాదాలు చేస్తూ అవగాహన కల్పించేందుకు, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రతి ఒక్క ఓటరు సామాజక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మే 13 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రతి ఓటరు సామాజిక బాధ్యత అని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోనులో ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎపిక్ కార్డు నెంబర్‌ను యాప్‌లో నమోదు చేస్తే ప్రతి ఒక్క ఓటరు తన ఓటు హక్కు ప్రాంతం, పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేస్తుందన్నారు. మహిళా సంఘాలు ఓటింగ్ శాతం 100శాతం నమోదు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపుకలెక్టర్ పింకేష్ కుమార్, జెడ్పీసీఈఓ అనిల్ కుమార్, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, మహిళా సంఘాలు పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ గడువును ఈనెల 10 వరకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈదురు, గాలులు అకాల వర్షంతో నష్టపోయిన...

రైతులను ఆదుకోవాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ

నవతెలంగాణ బచ్చన్నపేట



అకాల వర్షాలు, ఈదురు గాలులకు తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే కదలాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీరమణ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం బృందం రాలిపోయిన మామిడి కాయలను, పడిపోయిన మామిడి చెట్లను పరిశీలించి మామిడి రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి మామిడికాయలు చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల మామిడికాయలు నేలరాలి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 10 లక్షల పైన పెట్టుబడి పెట్టి నష్టపోయారని అన్నారు. తక్షణమే మావిడి తోట రైతులను ఆదుకోవడం కోసం ఎకరాకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, పడిపోయిన మామిడికాయలను ప్రభుత్వమే కొవాలని, ప్రభుత్వ యంత్రాంగం జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి పంట నష్టపరిహారాన్ని అందించడానికి పర్యటన చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఆస్తి నష్టం జరిగిందని,అనేకచోట్ల చెట్లు కూలి కరెంటు లైన్‌స్తంభాలు పడిపోయాయని, కరెంటు స్తంభాలు కూలి రాత్రంతా అంధకారం నెలకొందని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో పోసి ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిందని, ప్రతి గింజకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సంచు విజేందర్ మాట్లాడుతూ ఈదురు గాలుల వల్ల రాలిన మామిడి కాయలను ప్రభుత్వం కొనుగోలు చేసి మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు తడిసి నష్టపోయిన వరిధాన్యం,రాలిపోయిన మామిడి కాయల పంటలను అంచనావేసి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు గబ్బెట రఘుపాల్, బుర్రి ప్రసాద్, సోమన్న, మల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డబ్బు, పదవులకు అమ్ముడుపోయిన దొంగ శ్రీహరి

- ఎమ్మెల్యే పల్లా, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలగణపురం



పదవులకు డబ్బుకు అమ్ముడుపోయిన గజదొంగ కడియం శ్రీహరి అని జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని మాణిక్యపురం, సిరిపురం, మంథోని గూడెం, జీడికల్, గుమ్మడవెల్లి, కళ్లెం, లింగాలగణపురం గ్రామాలలో వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఒక డమ్మీ... అప్పుడు అయ్య బీఆర్ఎస్ స్క్రిప్ట్ రాసిస్తే బీఆర్ఎస్ గురించి మాట్లాడింది. ఇప్పుడు కాంగ్రెస్ స్క్రిప్ట్ రాసిస్తే కాంగ్రెస్ స్క్రిప్ట్ చదువుతుంది. అధికారం కోసం కడియం శ్రీహరి ఎంతమందినైన అనగతొక్కుతాడు, ఎన్ని పార్టీలైన మారతాడు.60 సంవత్సరాలుగా రిజర్వేషన్ వాడుకుంటున్న నువ్వు ఒక్క దళిత నాయకుడినైన ఎదగానిచ్చావా..? నిజంగా నిజాయితీ గల వాడివి అయితే నీ కులమేందో..? నీ పర్వతగిరిలో నిరూపించుకోవాలి. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కసితో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఒక ఉద్యమకారుడు సుధీర్ కుమార్‌ని గెలిపించుకుందామా..! ఒక దళిత ద్రోహి, నమ్మకద్రోహి,నమ్మించి గొంతుకోసి, గుంటనక్క కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు ఓటేస్తామా అని ప్రజలందరు ఆలోచించుకోవాలని అన్నారు. మండలంలో ఒక తట్టెడు మట్టికూడా తీయని దొంగ కడియం శ్రీహరి. మండలం మొత్తంలో ఒక్క శిలాఫలకం కూడా లేదు తనది. జనగామ జిల్లాను తీసేసి లింగాల ఘనపూర్ మండలానికి నష్టం చేకూర్చాలని చూస్తున్నాడు. తను ఎలాగైతే నమ్మించి గొంతుకోసాడో మీరు కూడా అలాగే నమ్మించి వాడిని నట్టేట ముంచాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ కార్యకర్తల కష్టార్జితంతో గెలిచిన నువ్వు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేతి గుర్తుమీద గెలవాలని కడియం శ్రీహరికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ, నియోజకవర్గ ప్రచార ప్రోగ్రామ్స్ కో-ఆర్డినెటర్స్, క్లస్టర్ ఇన్చార్జిలు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కడియం కావ్యను ఎంపీగా గెలిపించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సీపీఎం బలపరిచిన వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ఇప్పగూడెం సీపీఎం, కాంగ్రెస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ దేశంలో అధికారాన్ని కొనసాగిస్తున్న బిజెపిని సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని, పదేళ్ల అధికారంలో ఉండి దేశాన్ని బీజేపీ సర్వనాశనం చేసిందని, రాజ్యాంగ వ్యవస్థల్ని నీరుగార్చి పౌరహక్కులను కాలరాసిందని, మనువాద, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ప్రజలలో చొప్పిస్తూ ప్రజల మధ్యన విభేదాలు సృష్టించిందన్నారు. కుల, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ దుర్మార్గపు పాలన సాగిస్తున్నదని బీజేపీ పాలనపై ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షమైన కడియం కావ్యని గెలిపించుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య, గ్రామాధ్యక్షుడు గొడుగు రాజు, పల్లె రవి, జూలుకుంట్ల రాజశేఖర్‌రెడ్డి, మంద మహేందర్, పోలాసు పరమేష్, గొడిశాల యాదగిరి, వంగపండ్ల సోమయ్య, పిట్టల శ్రీను, నాగేష్, దాసరి రాజు పాల్గొన్నారు.

కడియం కావ్యను గెలిపించాలని ఇంటింటా ప్రచారం

కొడకండ్ల : కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలిపించాలని కోరుతూ మండలంలోని మొండ్రాయి, ఏడునుతుల గ్రామాల్లో బుధవారం మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఆయా గ్రామాధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటు కోఆర్డినేటర్‌గా వినోద్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్ కుమార్ వరంగల్ పార్లమెంటు ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ కో-ఆర్డినేటర్‌గా నియమిస్తూ టీపీసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వినోద్ కుమార్ నియోజకవర్గంలో విలేకరులతో మాట్లాడుతూ కడియం కావ్య గెలుపు కోసం సమన్వయంతో విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అవకాశం కల్పించిన రాష్ట్ర పార్లమెంటు కో ఆర్డినేటర్ డాక్టర్ కత్తి వెంకటస్వామికి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సుధీర్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగా-కొడకండ్ల



బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని నరసింగాపురం గ్రామంలో బుధవారం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కప్పల రంగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ రాపోలు మురళి గుండె పోటుకు గురై ఉదయం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులర్పించి ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రవీందర్, మైనారిటీ జిల్లా నాయకులు అబ్దుల్లా, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూలిన కల్వర్టు స్లాబ్... పొంచిఉన్న ప్రమాదం

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ-గూడూరు

భీముని పాదం, సీతానగరం కోమలవంచ గ్రామాలకు వెళ్లే దారిలో వెళుతున్నారా..! జాగ్రత్త మరి ద్విచక్ర వాహనమైన, ఫోర్ వీలర్ అయిన ముందు గ్రహించకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మండలంలోని భూపతిపేట నుండి భీముని పాదం వెళ్లే రహదారి వద్ద కల్వర్టుపై స్లాబ్ ఒకసైడు పూర్తిగా కూలిపోయింది. దీంతో వచ్చిపోయే వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. నేషనల్ హైవే 365 రోడ్డు నిర్మాణంలో భాగంగా నిర్మించిన కల్వర్టు ఒకసైడు కోల్పోవడం పై విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లోపంగా నిర్మించడం వల్ల కూలిపోయిందని స్పష్టంగా తెలుస్తుంది. సీతానగరం భీముని పాదం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఈ రహదారి గుండా నడుస్తాయి. తప్పనిసరిగా ఈ కల్వర్టుపై నుండే వాహనాలు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న కల్వర్టులో పడిపోతాయి. మూలమలుపు వద్దే ఈ కల్వర్టు ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికులు కూలిన కల్వర్టు వద్ద వాహనదారులకు ఏర్పడే విధంగా కర్రలను ఏర్పాటు చేశారు. కల్వర్టు మరమ్మత్తులు చేయాలని భూపతిపేట, వెంగంపేట,సీతానగర్, కొమ్ములవంచ గ్రామస్తులు కోరుతున్నారు.



అకాల వర్షంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-గార్ల



మంగళవారం సాయంత్రం మండలంలో కురిసిన అకాలవర్షం, గాలి దుమారం కారణంగా మండలంలోని వివిధ గ్రామాలలో మామిడి రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది.మండలంలోని బుద్దారం, సీతంపేట, ముల్కనూరు, మద్దివంచ, పోచారం, పినిరెడ్డిగూడెం తదితర గ్రామాలలో సుమారుగా 350 ఎకరాలకు పైగా నష్టం వాటిల్లినట్లు మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే మామిడి రైతుల కు పంటల దిగుబడి తగ్గగా, గత రెండు వారాల క్రితమే కురిసిన అకాల వర్షం, గాలి దుమారం కారణంగా చేతికి అందిన మామిడి కాయలు రాలిపోయి దిక్కులేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు మంగళవారం కురిసిన అకాల వర్షం, గాలి దుమారం కారణంగా చెట్లకు ఉన్న మామిడికాయలురాలి మరింత నష్టం వాటిల్లింద రైతులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిపాటి రాజారావు, నంద్యా, మామిడి రైతులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

మామిడి కాయలు నేలరాలి తీవ్రంగా నష్ట పోతున్న మామిడి రైతులకు ప్రభుత్వం ఎకరానికి 25 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గడ్డిపాటి రాజారావు, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండువారాల వ్యవధిలోనే ఆకాల వర్షం,గాలి దుమారం చెలరేగడంతో మామిడి పంటలు పూర్తిగా నష్టపోయారని సంబంధిత అధికారులు నష్ట పోయిన మామిడి పంటలను అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

మురళీ కృష్ణ గెలుపుకు ప్రచారం

నవతెలంగాణ-గార్ల

మానుకోట పార్లమెంట్ సభ్యులుగా న్యూడెమోక్రసి ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా పోటి చేస్తున్న మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని అ పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు పిలుపు నిచ్చారు. మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు, రైతు కూలీ సంక్షేమ పథకాలు, మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం జరిగి నిరంతరం భూములలో పంటలు పండలన్నా పార్లమెంటులో ప్రజల తరపున కొట్లాడే మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. గురువారం జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సక్రు, లక్ష్మణ్, హరి, బాబులాల్, బి.శాంతి,అనసూయ, లక్ష్మిపద్మ తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ ధ్వంసం.. వృథాగా పోతున్న నీరు



గార్ల : గార్ల నుండి చిన్న బంజార తండా వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో బుధవారం మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అయి తాగునీరు వృథాగా పోతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బందితో పైప్‌లైన్ ధ్వంసం అయిన స్థలానికి చేరుకుని తాత్కాలిక మరమ్మత్తులు చేయించి మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించారు.పైపులైన్ ధ్వంసంపై మిషన్ భగిరథ ఎఈ వేణుగోపాల్ రెడ్డిని వివరణ కోరగా యుద్ధ ప్రాతిపాదికన ధ్వంసం అయిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించి ప్రజలకు తాగునీటిని అందిస్తామని చెప్పారు.

మల్బరీ పట్టు పెంపకం కేంద్రాలను సందర్శించిన జేడీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని పట్టుపురుగుల పెంపకం కేంద్రంను, మల్బరీ తోటలను బుధవారం జెడీ లత అనసూయ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ సందర్శించి సాంకేతిక ఆధారిత సూచనలు చేశారు. కొత్తగా సెరికల్చర్, సాగు చేయు రైతుల వివరాలు తీసుకోవాలని సంబధిత సెరికల్చర్ అధికారిని కోరారు. కేసముద్రంలో మల్బరీషెడ్లు పరిశీలించారు. పెనుగొండగ్రామంలో కొత్త సెరికల్చర్ రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందు దయాకర్‌రావు అసిస్టెంట్ డైరెక్టర్ పట్టు రైతు పార్ధసారథి రెడ్డి, రాజు, రాము సతీష్ రెడ్డి, రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
4

గురువారం | మే 9, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షులుగా రవి



నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడిగా భూక్య రవి నాయక్‌ను ఎన్నుకున్నట్లు మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డికి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఆదివాసి జాతీయ వైస్ ప్రెసిడెంట్ తేజావత్ బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ జిల్లాఎస్టిసెల్ అధ్యక్షులు రవికుమార్,కాంగ్రెస్ మండలాధ్యక్షులు కంబాల ముసలయ్యకు, మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



పాత కొత్త అంతా సమిష్టిగా పని చేయాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

పాత కొత్త అంతా కలిసి సమిష్టిగా పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పథకాలు, సంక్షేమం అందుతాయన్న నమ్మకం, ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న ఆదరణ చూసే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్నారన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని తానంచర్ల, వీరారం, దుబ్బతండా, అనెపురం, వెంకటియతండా, జీన్యతండా, మూలమర్రి తండాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తండాల్లో కొత్త పాత అంతా కలిసి సమిష్టిగా ప్రచారం కొనసాగించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బూత్‌ల వారీగా పార్టీని బలోపేతం చేసి అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలన్నారు. పార్టీని బలోపేతం చేసే నాయకులను వచ్చేస్థానిక ఎన్నికల్లో గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన తానంచర్ల బీఆర్ఎస్ ఎంపీటీసీ గుగులోత్ రమేష్, వీరారం డీఎస్ రవి, తోకబత్తిని చిన్ని, బానోత్ పాండునాయక్, సోమలక్ష్మి, జీన్యతండా వెంకన్న, మరో 20మంది కార్యకర్తలు, ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణాధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, ఐలమల్లు, బోర గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మండల నాయకులు పాశం నరేష్ రెడ్డి, ఎన్.శ్రీకాంత్ రెడ్డి, అంజి, నర్సిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపునుకాంక్షిస్తూ బుధవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు, సిపిఎం పార్టీల నాయకులు ఉమ్మడిగా ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీగా సుధీర్ కుమార్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ అధ్యక్షులు ముద్దం వీరారెడ్డి, ఎంపీటీసీ దోనుక ఉప్పలయ్య

నవతెలంగాణ-తొర్రూరు రూరల్

వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమ్మాపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, ఎంపీటీసీ దోనుక ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ కడెం యాకయ్యలు కోరారు. బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రరావు,గూడెల్లి ఎల్లయ్య, యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, మాజీ వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్, నాయకులు దోనుక రాంబాబు,సైదులు, యాకసోములు,మార్క శ్రీనివాస్, బొమ్మెర బాష, ఏనుగంటి శ్రీకాంత్, మద్దెల సంతోష్, యాకుబ్ పాల్గొన్నారు.

అరిపిరాల గ్రామంలో...

వరంగల్ ఎంపీగా సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అరిపిరాల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ చెంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కల్వల గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి కవిత గెలుపు కోరుతూ బుధవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని, కళ్యాణలక్ష్మి, తులం బంగారం మాటలకే తప్ప ఆచరణలో అమలుకాలేదని అన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక ఉపేందర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి, సింగంశెట్టి ఏకాంతం, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఎదునూరి నరేష్, పూజారి సూరయ్య, సంగ రవి, చీకటి సతీష్, సురుగు రవి, మాతంగి రవి అశోక్, యాకయ్య అనిల్, పవన్, వెంకటేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను ఇక నమ్మం

- తొర్రూరు మున్సిపాలిటీ 6వ డివిజన్ మహిళలు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ 6వ వార్డు అంబేద్కర్ నగర్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బుధవారం ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో స్థానిక మహిళలు మాట్లాడుతూ మాకు అన్ని విధాలా న్యాయం చేసిన దయాకర్ రావు వెంటే మేము ఉంటాము, దొంగ హామీలతో మా మహిళలను మోసం చేసిన కాంగ్రెస్, మా ఓట్లతో గెలిచి పార్టీ మారిన దొంగ ప్రజాప్రతినిధులు,నాయకులకు మా ఓటుతో బుద్ధి చెప్తామని అన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌కే మా ఓటు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సితారాములు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, కౌన్సిలర్ నాగరాజు,మండల నాయకులు భూపాతి,వెంకన్న, శేఖర్,6వ వార్డు నాయకులు ఆశయ్య పల్ల వెంకన్న, నాగరాజు, మహిళా నాయకురాలు యాకాంత, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-బయ్యారం

ఏజెన్సీ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మాట్లాడారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, బయ్యారం రైతులకు జీవనాధారమైన పెద్ద చెరువును అభివృద్ధి చేయడంతో పాటు శాశ్వత కాలువల మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలోమండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో 7,500 వేల కోట్లు రైతు బంధు నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే రైతులకు రెండు



లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతుందని పేర్కొన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికల వాగ్దానాలను అమలుపరుస్తుందని పేర్కొన్నారు. అనంతరం గిరిజన సంఘాల మద్దతు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చేపూరి మౌనిక, ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ బహిరంగ సభలో మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, డిఎల్ఎం కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిషన్ నాయక్, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-తొర్రూరు/మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన, ఉపాధ్యాయ అర్హతపరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్‌ను ఆ బాధ్యతల నుండి వెంటనే తొలగించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో యూటీఎఫ్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్‌పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదే పదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ వ్రాసి రహస్యంగా ఉంచారని, ప్రధానోపాధ్యాయులకు, పని చేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్‌కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ వైఖరిపై మురళీకృష్ణ మండిపడ్డారు. గత మూడు సంవత్సరాలుగా కమీషనర్ పనితీరు బాగా లేదని, విద్యాశాఖలో వేలాది కోర్టు కేసులు పడటానికి కమిషనర్ అసమర్ధ వ్యవహార సరళే కారణమని ఆరోపించారు. కమిషనర్‌ను తక్షణమే ఆ బాధ్యతలనుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి



పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్‌ను నియమించాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల్లో వేసవి సెలవులు ముగిసేలోగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, జిల్లా కార్యదర్శి బిక్షపతి, నాయకులు వెంకటేశ్వర్లు, యాకుబ్, రమేశ్, అజయ్, యకయ్యా, వంశీకృష్ణ, శేఖర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్‌ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం గర్ల్స్ హైస్కూల్ మహబూబాబాద్‌లో జి.సంజీవ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షులు జి.సంజీవ, కురవి మండలాధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరి నాయక్, ఉపాధ్యాయులు ఎం.కుమార్, కె.ప్రసాద్, బి.బాబు పాల్గొన్నారు.

లక్ష రూపాయలు, తులం బంగారం ఏది..? : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

కేసీఆర్ పాలనలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పంపిణీ చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు తులం బంగారం లక్ష రూపాయలు నగదు చెల్లిస్తామని చెప్పి నేటికీ ఐదు నెలలైనా చెల్లించలేదని, ఐదు నెలల నుండి ఎవరికీ పెళ్లిళ్లు కాలేదాఅని..? మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. అంతేగాక ఆరు గ్యారంటీలు, 13వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలలకే రూ.25వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై భారం మోపిందని, అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై రైతులు వ్యతిరేకత కనబరుస్తున్నారని, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వారికి మొండి చేయి చూపారని, ఆరుగ్యారంటీలు 100రోజుల్లో పూర్తి చేస్తానన్న హామీలను తుంగలో తుక్కారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ కవిత తరపున బుధవారం ఆయన మరిపెడ మండలంలోని తానంచర్ల, మూలమర్రితండా, వాల్యతండా, కోట్యాతండా, అజ్మీరతండా, డీఎస్ఆర్ జెండాల తండా, బురహాన్‌పురం, గుండెపుడి, పర్కల్‌జాల్‌తండా, నీలికుర్తి, బావోజిగూడెం, వెంకంపాడు, గిరిపురం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన అధికార కాంగ్రెస్‌ని, వారు ఇచ్చిన హామీల వైఫల్యంపై తూర్పార పట్టారు. ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయారని, రైతులకు వంద శాతం న్యాయం చేసింది కేసీఆరే అన్నారు. గెలిచి ఐదు నెలలు దాటినా తులం బంగారం, రూ.15వేల రైతు భరోసా జాడే లేదన్నారు. అంతే కాకుండా రేవంత్ రెడ్డి వల్లే కరువు వచ్చిందని, మరోసారి కాంగ్రెస్‌కు ఓటేస్తే పూర్తిగా మోసపోతారన్నారు.బీఆర్ఎస్ నుంచి ప్రశ్నించే గొంతుకగా తన బిడ్డ కవితను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్ర



మాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోత్ అరుణ, జడ్పీటీసీ తేజావత్ శారదా, జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, మండల నాయకులు తేజావత్ రవీందర్, గుగులోత్ రాంబాబు, తానంచర్ల మాజీ సర్పంచ్ దిగజర్ల శ్వేతా ముఖేష్, మూలమర్రి తండా నాయకులు తేజావత్ సక్రాం, రఘు, వాల్య తండా మాజీ సర్పంచ్ బాలు, నాయకులు శంకర్ నాయక్, కోట్యాతండా నాయకులు తేజావత్ బాలాజీ, అజ్మీర తండా మాజీ సర్పంచ్ దేవీక, డీఎస్ ఆర్ జెండాల్ తండా మాజీ సర్పంచ్ రమా రెడ్యా, బురహాన్ పురం నాయకులు మచ్చ వెంకటనర్సయ్య, గుండెపుడి మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి, ఎంపీటీసీ పులుసు రజితా చిరంజీవి, పర్కల్ జాల్ తండా నాయకులు మాజీ ఎంపీటీసీ సైదులు, కొండయ్య, నీలికుర్తి మాజీ సర్పంచ్ గుడిపుడి శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ మీనయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగన్న, బావోజీగూడెం మాజీ సర్పంచ్ అజ్మీర బేబీరాణి రెడ్డి, నాయకులు దిగజర్ల శ్రీనివాస్, పట్టాభి, వెంకంపాడ్ మాజీ సర్పంచ్ తప్పెట్ల ఉప్పమ్మ వెంకన్న, మేన వెంకన్న, డా.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ వ్యవసాయానికి వర్తింప చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంకు సౌకర్యాలు పెంచి వ్యవసాయ రంగానికి వర్తింపజేయాలని ప్రతినిధి బృందం సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈజిఎస్ పనులపై మండలంలోని బయ్యారం గ్రామం, చెన్నంగల గడ్డ, కట్టుగూడెం, చర్లపల్లి గ్రామాల్లో జిల్లా ప్రతినిధి బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సీజన్ లేనప్పుడు వ్యవసాయ కూలీలకు, ఇతర కార్మిక వర్గానికి ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆనాడు సుమారు లక్ష కోట్లతో ఈ పథకానికి నిధులు కేటాయిస్తే ఈనాటి బిజెపి ప్రభుత్వం 60 వేల కోట్లకు నిధులు కుదించటం జరిగిందని, క్రమేపి ఈ పథకాన్ని రద్దు చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉమ్మగాని సత్యం మాట్లాడుతూ ఈ పథకాన్ని 200 రోజులకు విస్తరించాలని, పని ప్రదేశంలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, బకాయి ఉన్నవారికి తక్షణమే చేసిన పనికి బిల్లులు చెల్లించాలన్నారు. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే కుట్రను అడ్డుకోవాలంటే బిజెపిని ఓడించాలన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ పనిలో కొలతలు లేకుండా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని, ప్రమాదంలో గాయపడ్డ వారికి పది లక్షల ప్రమాద జీవిత పథకాన్ని వర్తింపజేయాలని, అలాగే చనిపోతే 50 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వడ్లమూడి సురేష్



బయ్యారం : కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరి, పార్లమెంట్ సభ్యుడు రఘురాం రెడ్డితో బుధవారం ఎన్నికల ప్రచారంలో మండల కేంద్రానికి చెందిన సత్తుపల్లి ఎన్నికల కోఆర్డినేటర్, మాజీ మండలాధ్యక్షుడు వడ్ల మూడి సురేష్ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఆరోగ్యం

తొర్రూరు : క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సమాఖ్య స్ఫూర్తిని సహకార భావాన్ని పెంపొందిస్తాయని మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్, స్థానిక హైస్కూల్ హెచ్ఎం జిల్లా లక్ష్మీనారాయణ, ఎంఎస్ఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూల్లో బుధవారం ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి కప్ వాలీబాల్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ సమావేశం రాయపల్లి యాకయ్య సమన్వయ కర్తగా గోడిశాల నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈ క్రీడను మరింత బలోపేతం చేస్తూ జిల్లా స్థాయిలో కూడా టోర్నమెంట్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని అన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని జెల్లా లక్ష్మీనారాయణ రూ.4116 అందించగా, ద్వితీయ బహుమతిని శ్రీధర్ రూ.3116, తృతీయ బహుమతిని రాములు రూ.2116 అందజేశారు. కాగా వేసవి కప్పు ప్రథమ, ద్వితీయ తృతీయ విజేతలకు జ్ఞాపికలను కోఆర్డినేటర్ రాయిపల్లి యాకయ్య వారి నానమ్మ కీర్తిశేషులు రాయిపల్లి లచ్చమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. కప్ ప్రథమ బహుమతిని నాగరాజు అండ్ టీం, ద్వితీయ బహుమతిని మనోజ్ అండ్ టీం, తృతీయ బహుమతిని మహేష్ టీం అందుకున్నారు. బహుమతులు అందించిన లక్ష్మీనారాయణ, శ్రీధర్, రాములును సన్మానించారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ను భరత్‌కి అశోక్ రూ.1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూర్ గౌరవాధ్యక్షులు ఎర్రోజు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, సమన్వయకర్తలు కోట మురళి, మహేష్, రాములు, క్రీడాకారులు సంతోష్, కొమ్మనబోయిన వెంకన్న, రఘు, రంజాన్,ఆడేపు రవికుమార్, జోగు వెంకన్న, గుర్రం వెంకన్న, లింగరాజు, విజయ్, నవీన్, నాగరాజు, కొండం జనార్దన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

దంతాలపల్లి : మండలంలోని గున్నేపల్లి గ్రామంలో అకాల వర్షానికి తడిచిన ధాన్యం రాశులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ తూర్పు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం ప్రభుత్వమే గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని దళారులను ప్రభుత్వం కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ సర్వాన్, రైతులు కందుల కొమురయ్య, పొన్నటి సోమయ్య, పొన్నాల ఉమేష్, గొర్రె మల్లయ్య మేడిడే రామ్మూర్తి,గండి సుజాత తదితరులు పాల్గొన్నారు.



మతతత్వ బీజేపీని గద్దెదించాలి

- సీపీఎం మానుకోట జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

రాముడిని సైతం రాజకీయం చేస్తున్న మతతత్వ బిజెపి అభ్యర్థిని ఓడించి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో తొర్రూరు మండల విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీసభ్యుడు మార్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. మాయ మాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా.. పేద మధ్య తరగతి కుటుంబాలపై మోయలేని బరువును మోపిన బిజెపి ప్రభుత్వానికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, బోర స్వామి, దొనుక దర్గయ్య, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, జంజిరాల శంకర్, ఉమ్మగాని యాకయ్య ధరావత్ యాకన్న, నరసింహ, మార్క సుధాకర్, యనమాల క్రాంతి, ఎండి నజీర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గద్దెదించడమే సీపీఎం లక్ష్యం : బాణాల రాజన్న



మరిపెడ : ఆర్ఎస్ఎస్ అడుగుజాడలో నడిచే మతోన్మాద బీజేపీని గద్దెదించడమే సిపిఎం లక్ష్యం మరిపెడ సిపిఎం మండల నాయకులు బాణాలు రాజన్న అన్నారు. బుధవారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో సిపిఎం సమావేశంలో రాజన్న మాట్లాడుతూ బిజెపి అభ్యర్థులను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సిపిఎం పార్టీ కృషి చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాడు నల్లధనాన్ని బయటకి తీసి పేదల ఎకౌంట్లో 15 లక్షలు వేస్తానని చెప్పారు. కానీ మోడీ నేటికీ నల్లధనం చేయకపోగా ఉద్యోగాలు ఈయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని, పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు బిజెపి ప్రభుత్వాలను ఓట్లతో బుద్ధి చెప్పడమే సాధ్యమన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందాల రమేష్ అల్లి శ్రీనివాస్ రెడ్డి, గుండ గాని మసూదన్, బింగి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి : ఆకుల రాజు



పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు సీపీఎం మద్దతిస్తుందని వారి గెలుపు కోసం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రజా సమస్యలను పట్టించుకోలేదని అందుకోసం రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపిలను ఓడించి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య, మండల నాయకులు నల్లపు సుధాకర్, కట్ల కృష్ణయ్య, గంధసిరి శ్రీనివాస్, జ్యోతిబసు, బత్తిని వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ గెలుపు అభివృద్ధికి మలుపు


- కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులతో ఎమ్మెల్యే కనకయ్య ప్రచారం



నవతెలంగాణ-గార్ల


బిజెపి మతోన్మాద అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఈ ఎన్నికలలో దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు దేశ అభివృద్ధికి మలుపు కానుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు బుధవారం మండలంలో పెద్ద కిష్టాపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద, గషాపులలో ఓటర్లను కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్ల చట్టాలను బలవంతంగా తీసుక రాగ రైతులు ప్రతిఘటించి సుదీర్ఘ పోరాటంలో ఎందరో రైతులు మరణించారని రైతుల మరణానికి కారణం అయిన బిజెపిని ఈ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి ఎంపి ఎన్నికలలో ఓటు వేస్తే బిజెపికి ఓట్లు వేసినట్లే అవుతుందని బిజెపి, బీఆర్ఎస్‌లను ఓడించి బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు ధనియాకుల రామారావు, వడ్లమూడి దుర్గా ప్రసాద్, గుండా వెంకటరెడ్డి,మాళోత్ వెంకట్ లాల్, బి.నాగేశ్వరావు,జె.రమేష్,జి.రాంసింగ్,కట్టె బోయిన శ్రీనివాస్, జె.వెంకన్న, కందునూరి శ్రీనివాస్, భూక్యహరి, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, నాగమణి, లోకేశ్వరావు, ఎల్లయ్య, సత్యం, వీరభద్రం, బాజీ, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి : ముంజపల్లి వీరన్న



నవతెలంగాణ-తొర్రూరు

పోరాడి సాధించుకున్న హక్కులను గుర్తించే భారత రాజ్యాంగం దాని ద్వారా అమలవుతున్న రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్న బిజెపి ఎన్‌డిఏ కూటమిని ఓడించాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతా నవీన్, బీమా, సురేందర్, ప్రసాద్, వెంకన్న, మల్లయ్య సాయిలు పాల్గొన్నారు.



కేసముద్రం రూరల్ : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ కామ్రేడ్ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓటేసి గెలిపించాలని సిపిఐ (ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల నారాయణపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మండల సహా య కార్యదర్శి కామ్రేడ్ అన్నారపు హనుమంతు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హాలావత్ లింగ్యా, కొరవి సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి సామ పాపయ్య, కేసముద్రం మండల సహాయ కార్యదర్శి అన్నారపు హనుమంతు, సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజయ్య, సైదులు, గుండు కొమరక్క, దాసరి స్వరూప, బెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
5
గురువారం మే 09, 2024 www.navatelangana.com

పద్మశాలి కుల సేవా సంఘం ఎన్నిక

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని వేములపల్లి గ్రామంలో బుధవారం పద్మశాలి కుల సేవా సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా తాటిపాముల కేదారి, ఉపాధ్యక్షు డిగా ఎలగొండ రాజు, ప్రధాన కార్యదర్శిగా బూర మొగిలి, కోశాధికారులుగా మాచర్ల వేణు, ఆడెపు ప్రతాపును ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కేదారి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చినందుకు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు బూర రాజకుమార్, కుసుమ బిక్షపతి, కుసుమ రవి,మునుకుంట్ల సమ్మయ్య శంకరయ్య, మొగిలి, సమ్మయ్య శ్రీరామ్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి

మొగుళ్ళపల్లి : పిడిగుపడి దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని పిడిసిల్ల గ్రామంలో జరిగింది. పిడిసిల్ల గ్రామానికి చెందిన గంట రమణారెడ్డి అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న సమయంలో మంగళవారం అకాల వర్షం కురవడంతో దుక్కిటెద్దు పై పిడుగు పడి మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.55,000 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సొసైటీ మాజీ చైర్మెన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం



జిల్లాలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గణపురం సొసైటీ మాజీ చైర్మెన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో జిల్లాలోని అన్ని మండలాల్లో వరి పంట పూర్తిగా నెలవాలిందని, పంట దెబ్బతిందని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే పార్టీలో చేరికలపై ఉన్న శ్రద్ధ రైతులపై పెట్టి నష్ట పరిహారం వచ్చేలా సహకరించాలన్నారు. లేదంటే రైతులను సంఘటితం చేసి పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికే రైతుబంధు, రుణమాఫీ లేక రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో రైతుల పై గాలి వర్షం పిడుగుపడినట్లు అయిందని పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి : ఇండియా కూటమి

నవతెలంగాణ-చిట్యాల

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ భూపాలపల్లి జిల్లా సీపీఐ, సీపీఐ(ఎం) ఇండియా కూటమి నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఇండియా కూటమి రాష్ట్ర, జిల్లానాయకులు మా ట్లాడారు. పదేండ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తూ నియంతా పాలన సాగిస్తున్నదని అన్నారు. నల్ల చట్టాలను అమలు పరుస్తూ రైతులను కాల్చిచంపి ఓట్లు ఎలా అడుగుతారని అన్నారు. రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిందేమీ లేదని, బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు. ప్రయివేటు రంగాల్ని పెంచి పోషిస్తూ ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు కట్ట బెడుతోందన్నారు. విద్యా ఉద్యోగ రంగం, రైతాంగాన్ని వి స్మరించిందన్నారు. మోడీ పాలనకు చరమగీతం పాడేందుకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్యను



గెలిపించాలని కోరారు. పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, రాష్ట్ర నాయకులు దబెట రమేష్ ఓరామ్ సమ్మయ్య బుర్ర లక్ష్మణ్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య పాల్గొన్నారు.

టేకుమట్ల : కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న మతోన్మాద బీజేపీ పాలనకు చరమగీతం పాడాలని ఇండియా కూటమి నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఆర్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమా



వేశానికి కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బండ శ్రీకాంత్, సీపీఐ(ఎం) నాయకులు మైస రామ చందర్, సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, వైనాల రవీందర్, కృష్ణారెడ్డి, కత్తి సంపత్, తోట గట్టయ్య, గుడిగంటి మహేందర్గ, వందుగ శ్రీనివాస్, నరేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మోడీ నియంతృత్వ పాలన నుండి దేశాన్ని రక్షించుకోవాలని ఇండియా కూటమి నాయకులు కోరారు. బుధవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి స్థానిక నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీలను చిత్తుగా ఓడించి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం కూటమి గ్యారెంటీ గోడ పత్రికను ఆవిష్కరించారు. పార్లమెంట్ ఎన్నికల జిల్లా కో ఆర్డినేటర్ మార్క విజయ్ కుమార్,టౌన్ అధ్యక్షులు రమేష్,తక్కళ్ళ పల్లి రాజు, రఫీ, అప్పం కిషన్,వున్నం చందర్ రావ్,మండ రవి, వెంక టేశ్వర్‌రెడ్డి, శ్రీహరి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండీ రాజ్ మహ్మద్, కుమారస్వామి, నిమ్మల రాజయ్య, ఎండీ నబి, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి

జడ్పీ సీఈవో విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కున తప్పకుండా వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతం పెంచి ప్రజలలో ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డికాలని, ఎల్బినగర్, బానోత్ వాడలలో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటరు అవగాహన, కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. ఓటర్ల నుండి మేము తప్పని సరిగా మా ఓటు హక్కు వినియోగించుకుంటాం అని ఓటర్ల నుండి సంతకాలు సేకరణ చేపడుతున్నామని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ద్వారా ఆట, పాటలు కళారూపాలు ద్వారా, కళ ప్రదర్శనలు నిర్వహిస్తూ ఓటు ప్రాధాన్యతను తెలియచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు, ఆత్మకూరు మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, పులి రాధిక, కాస స్వాతి, గడ్డం నాగమణి, జాడి సుమలత, సెగ్గం శిరీష చీకట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ఓటు శాతాన్ని పెంచాలని నోడల్ అధికారి జడ్పీ సీఈవో విజయలక్ష్మి తెలిపారు బుధవారం ఎంపీడీవో ఎల్. భాస్కర్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి ప్రధాన కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. ఆ ఓటును ఎక్కడ ఉన్న వారి పరిధిలోకి వచ్చి ఓటు వేయాలన్నారు. ఇన్‌చార్జి ఏపీఎం ఇమామ్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశాలు, మహిళా సంఘం సభ్యులు, సీసీలు ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కావాల్సిన వసతులను ఏర్పాటు చేసేందుకు పోలింగ్ కేంద్రాలను ఏటూరునాగారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి దామోదరస్వామి, కార్యదర్శి రమాదేవి పరిశీలించారు. మండలంలో పోలింగ్ బూత్‌లు 28 ఉండగా ఏటూరు నాగారంలో 10 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిని పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు దామోదరస్వామి తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనపై దృష్టి

మండలంలో 28 పోలింగ్ కేంద్రాలున్నాయని అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్స్, మూత్రశాలలు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం పనులు చేపట్టినట్లు తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. బుధవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల రోజు ఓటర్లకు నీడనిచ్చేందుకు టెంట్లు, తాగునీటి వసతి, దివ్యాంగులకు ట్రైసైకిల్స్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ చీటీలను ఇప్పటికే బీఎల్‌ఓల ద్వారా పంపిణీ చేశామన్నారు. ఎవరైనా రాకపోతే పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలు, ఇతర అధికారుల ఫోన్ నంబర్లు ఉంటాయని వాటికి ఫోన్ చేసి చీటీలను పొందాలన్నారు.

నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి : ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యవహరించాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని మేడారం, కాటాపూర్, బీరెల్లి గ్రామాల్లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. లోక్సభ ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు నిబంధన లోబడి అనుమతులు మంజూరు వస్తుందని తెలిపారు. మండలంలోని ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు

నవతెలంగాణ - తాడ్వాయి

ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మండల మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాయం నర్సింగరావు విమర్శించారు. బుధవారం మండలంలోని లింగాల గ్రామంలో రెండు రోజుల నుండి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ను మెజారీటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన నరసింగరావు మాట్లాడుతూ.. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. వరికి బొనస్ రూ.500 ఇస్తామని రైతు భరోసా రూ.15000 ఇస్తామని, రుణమాఫీ చేస్తామని మహిళలకు రూ.2500 ఇస్తామని, విద్యార్థినులకు స్కూటర్లు ఇస్తామంటూ మోసపూరిత హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఓడించి, బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఊకె జగన్, చెన్నూర్ వెంకన్న, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపురం, అందుకు తండా, నైన్‌పాక, జడలుపేట, ఒడిదల, చల్లగరిగా, జూకల్, తిరుమలాపురం, చిట్యాల, నవాబుపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా



పర్యటించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మార్కర్ విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి, మాజీ జెడ్పీటసీ సాయిలు నాయకులు రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గెలిచినా.. ఓడినా.. ప్రజల మధ్యే ఉంటా ... : మాజీ ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-టేకుమట్ల

ఎన్నికల్లో గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతానని భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సుబ్బక్కపల్లి, సోమనపల్లి, అంకుషాపూర్, రామకిష్టాపూర్, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, గర్మిళ్లపల్లి, టేకుమట్ల, రాఘవరెడ్డి పేట, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, కుందనపల్లి, బండపల్లి, వేలంపల్లి, ఏంపేడు, దుబ్యాల, మందలోరిపల్లి, గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలి



పించడానికి కష్టపడి పని చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. సమైక్య ఆంధ్ర పాలనలో కరెంటు కష్టాలు, నీటి కష్టాలతో ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు జరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష రూపాయల రుణమాఫీ, ఐదు లక్షల రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ ,24 గంటల ఉచిత నాణ్యమైన కరెంటు అదుకున్నట్టు గుర్తు చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి ఓట్లు వేసి ప్రజలు మోసపోయారన్నారు. ఇచ్చిన గ్యారంటీల్లో ఏ ఒక్క గ్యారంటీ అమలు కావడం లేదని అన్నారు. మతతత్వ బీజేపీని గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టాలన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేశానని, డాక్టర్ సుధీర్ కుమార్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, ఉద్దమారి మహేష్, చిట్యాల వసంత, నాయకులు బొడ్డు సదయ్య, బందెల నరేష్, కొండ్రా ఓదెలు, ఆది రఘు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వలసలు

ఆహ్వానిస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు




మంథని నియోజకవర్గంలోని కాటారం, మల్హర్‌రావు, మహాదేవపూర్ తోపాటు పలు మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు, వలసలు గత వారం రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న వారికి ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు పార్టీ కండువాలు కప్పి సాధా రణంగా ఆహ్వానిస్తున్నారు. బుధవారం ఏగ్లాస్‌పూర్. చిల్లపల్లి. రామయ్యపల్లి. ఒడాల, పెద్దంపేట గ్రామాలకు చెందిన 100మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్

భూపాలపల్లి సీఐ డి నరేష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి సిఐ డి నరేష్‌కుమార్ తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు, కొంపల్లి గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా, ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బీఎస్ఎఫ్ బలగాలతో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు. గ్రామాలలోని ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ ప్రజలకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజల కోసం పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సుధాకర్, ప్రసాద్ బిఎస్ఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులు పాల్గొన్నారు.



అవినీతికి తావులేకుండా ధాన్యం కొనుగోలు

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మెన్ రామారావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అవినీతికి తావులేకుండా వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు తెలిపారు. బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కార్యనిర్వహణాధికారి సంతోష్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల మండలంలో ప్రారంభించిన 11 పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలను ఎవరు ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వకుండా, సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రమే ధాన్యం సేకరిస్తున్నట్టు తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. తాలు, తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది 6 శాతం వేతనాలు పెంచునట్లుగా, ఇటీవల ఇద్దరు డైరెక్టర్లు సస్పెన్షన్ అయిన విషయాలపై చర్చ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, రాజమ్మ సమ్మక్క, సురేష్, రాము పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం గోదావరి వద్ద బుధవారం గుర్తు తెలియని మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. స్థానికులు గమ నించి ఎస్సై భవాని సేన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకోగా ఆమె మృత్యువుతోమ కొట్టుమి ట్టాడుతోంది. గోదావరి నుంచి ఇసుకలో ఎడ్ల బండి ద్వారా తీరంపైకి ఎస్సై, పోలిస్ సిబ్బంది తీసుకొచ్చారు.108కు సమాచారం ఇవ్వడంతో ఆమెను హుటాహుటిన మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒక హెూంగార్డుతో భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు. మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లా పోచంపల్లికి చెందిన రామక్కగా పోలీసులు గుర్తించారు

మట్టిలో మాణిక్యం దళిత 'విద్యార్థి'

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందినదళిత విద్యార్థిని దుర్గం ప్రసన్న గత నెల ఏప్రిల్30 వ తారీఖున ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 10/10 జీపీఏ సాధించి మట్టిలో మాణిక్యం అనిపించుకుంది. పాఠశాల విద్యాశాఖ జనగామ జిల్లా ఆధ్వర్యంలో 2023 - 24 సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సూరారం గ్రామానికి చెందిన దుర్గం ప్రసన్న.ఈ సందర్భంగా



సూరారం గ్రామానికి చెందిన చెందినప్రజా ప్రతినిధులురాజకీయ నాయకులుబంధువులు అభినందించారు.



ఎన్నికల నేపథ్యంలో నగదు పట్టివేత..

నవ తెలంగాణ-భూపాలపల్లి టౌన్

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ వ్యక్తి నుండి 1,10,080 రూపాయలను పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు చూపించక పోవడంతో డబ్బులను సీజ్ చేసి ఎలక్షన్ అధికారులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

ఎండ తీవ్రతకు తాళలేక వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలం లోనీ బందారి గూడెంగ్రామం లోనీ అటవీ ప్రాంతంలో గందం రాజేష్ అనే వ్యక్తి ఎండ తీవ్రతకు గురై మృతిచెందిన సంఘటన ముకునూర్‌లో బుధవారం చోటు చేసుకుంది. పలిమెల ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు వరంగల్ జిల్లా పరికెడు గ్రామానికి చెందిన యాచకుడిగా గుర్తించారు. ముకునూర్ గ్రామం నుండి బందారి గూడెంకు నడుచుకుంటూ వచ్చి ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై మృతిచెందాడని యాచకుడి అక్క సరోజన తెలిపింది. సరోజన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిర్వహించి మృదేహంను వారికి అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.

చెరువులోపడి మహిళ మృతి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన మతి స్థిమితం కోల్పోయిన మహిళ మామిండ్ల లీల (56) గణపసముద్రం చెరువులో పడి మృతి చెందింది. ఈ ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన మామిండ్ల లీల కొన్ని సంవత్సరాలుగా మతి స్థిమితం కోల్పోయి చనిపోయేందుకు వెళ్లేదన్నారు. ఈ క్రమంలో ఉదయం ఇంట్లో నుండి వెళ్లిపోయి గణప సముద్రం చెరువులో జెసీబీ తీసిన పెద్ద గుంతలో పడి మృతి చెందింది. చెరువులో మృతదేహం తేలియాడుతుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీయించి పోస్టు మార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృత్యువాత


నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృత్యువాత పడిన ఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆరెపెల్లి నర్సయ్య దుక్కిటేద్దు మేతకు వెళ్ళింది. మంగళవారం రాత్రి గాలి వానతో కురిసిన వర్షానికి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద 11 కెవి విద్యుత్ వైరు తెగిపడడంతో అటుగా వెళ్లిన ఎద్దు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఎద్దు విలువ రూ.70 వేలు ఉంటుందని ప్రభుత్వం స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు నర్సయ్య వేడుకున్నాడు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు అదే ప్రదేశంలో చోటు చేసుకోవడంతో పక్కపక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వ్యవసాయ బోరు బావుల సమీపానికి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సివిల్స్ లో మెరిసిన మరో ఆణిముత్యం...

గుంటూరు పల్లి నుండి ఇద్దరు ఎంపిక, గ్రామస్తుల హర్షం

నవతెలంగాణ-చిట్యాల



సివిల్స్ లో మెరిసిన మరో ఆణిముత్యం మండలంలోని గుంటూరు పల్లె గ్రామానికి చెందిన మన్యం అజయ్‌కుమార్ ఆల్ ఇండియా లెవెల్ లో సివిల్స్‌లో 44 ర్యాంకు సాధించారు. గుంటూరు పల్లి గ్రామానికి చెం దిన మన్యం వాసు భూలక్ష్మి కుమారుడు మన్యం అజయ్ కుమార్ బుధ వారం విడుదలైన సివిల్స్ ఆల్ ఇండియా లెవెల్ లో 44 ర్యాంక్ ఉత్తీర్ణ తతో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఐ ఎఫ్ ఎస్ జాబ్ సాధించినట్లు పేర్కొ న్నారు. ఇటీవల అదే గ్రామం నుండి ఐఏఎస్ సాధించిన సాయి హర్షిత్ ఐఏఎస్ సాధించి వారణాసిలో జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహి స్తున్నారు. అదే గ్రామంలో బుధవారం రిలీజ్ అయిన సివిల్స్ ఫలితాల్లో అదే గ్రామానికి చెందిన అజయ్ కుమార్ 44వ ర్యాంకు సాధించడం పట్ల ఒకే గ్రామం నుండి సివిల్స్ లో ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా సివిల్స్ ఆల్ ఇండియా లో వని సాధించడం పట్ల వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

రైతు, కార్మిక వ్యతిరేకి మోడీని గద్దె దించాలి

నవతెలంగాణ-హనుమకొండ

కార్మిక వ్యతిరేక విధానాలతో దుష్పరిపాలన చేస్తున్న బీజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సంసిద్ధమైందని బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశానికి మునిగాల బిక్షపతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ ఉ ద్యమాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కోట్లాది మంది కూలీల పొట్ట కొట్టిన దుర్మార్గ పాలకులకు బుద్ది చెప్పే సమయం వచ్చిందన్నారు. గత పదేళ్లలో ఎస్సీ ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాలకు , మైనార్టీలు, మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశ సంపదను దోచుకున్న కార్పోరేట్ల, పారిశ్రామికవేత్తల ఆస్తులు ఆకాశానికంటాయని శ్రమజీ వుల బ్రతుకులు పాతాళానికి దిగజారాయన్నారు. సామాజిక న్యాయం కోసం, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగం, బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ల రక్షణ కోసం మోడీ పాలనకు చరమగీతం పాడి ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించేందుకు దేశవ్యాప్తంగా బికేఎంయూ కృషిచేస్తుందన్నారు. ఇండి యా కూటమిపక్షాన వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోతె లింగారెడ్డి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి , అయిల య్య, బొట్టు బిక్షపతి, కందుల కవిత కార్యకర్తలు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-శాయంపేట



పార్లమెంటు ఎన్నికలలో మతతత్వ బిజెపి పార్టీని ఓడించి, సెక్యులర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పిలుపునిచ్చారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో బుధవారం హమాలి కార్మికుల సమావేశం సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా బిక్షపతి పాల్గొని మాట్లాడారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం హమాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొట్ల రాజు, అధ్యక్షులుగా తాళ్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా భోగి రమేష్, సహాయ కార్యదర్శులుగా మాదారపు శ్రీనివాస్, రేవూరి సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొయ్యాడ ఓం ప్రకాష్, మామిడి శ్రీను, బొమ్మకంటి విజయ్ కుమార్, పెండెల సుమన్, కోశాధికారిగా కొయ్యాడ రవి, కార్యవర్గ సభ్యులు గా కొయ్యాడ విజయ్‌కుమార్, గుజ్జుల చంద్రమోహన్, శ్రీను, వెంకన్న, బిక్షప తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జక్కు రాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఉస్మాన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల, గంగిరేణిగూడెం, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మాందారిపేట, గట్లకానిపర్తి గ్రామాలలో గురువారం పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో జరిగే సమావేశాలకు బూత్ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొనాలని బుచ్చిరెడ్డి కోరారు.

మండలంలో వేడెక్కుతున్న రాజకీయం

నవతెలంగాణ-ఆత్మకూర్

పార్లమెంట్ ఎన్నికల్లో నేపథ్యంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రచారంతో మండల రాజకీయం వేడెక్కింది. మండలంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి డాక్టర్ కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తుండగా, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండల వ్యాప్తంగా ప్రచారం చేపట్టారు.

వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఆత్మకూర్ మండల కేంద్రము తో పాటు పలు గ్రామాల్లో ఇప్పటికే ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాలు మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని అన్నారు. ప్రధాన పార్టీల నేతలు, నాయకుల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయం వేడెక్కుతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ లో ఏ పార్టీ గెలుస్తుందో వెచి చూడాలి అని మండల ప్రజలు అంటున్నారు.

ఇంటింటా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటేసి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ బీఆరెస్ మండల అధ్యక్షుడు దూరిశెట్టి చందా (చంద్ర మౌళి), గ్రామ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ కిన్నెర మణి, ముఖ్య నాయకులు సంగానీ వేణు, కొక్కిరాల శ్రీధర్ రావు, మెర్రి సారయ్య, గొడిశాల రంజిత్, నేవారుగొమ్ముల రవీందర్ రావు, దుప్పటి మొగిలి, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి : రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

బుధవారం ఆత్మకూర్ మండలంలోని చౌళ్ళపల్లి ,ఆత్మకూరు, గుడెప్పాడ్ గ్రామాల్లో ఎంపిటిసిల పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి వ రంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ రంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు రవీందర్ ధాల్వీ, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే శ్రీ మొల్గూరి బిక్షపతి పాల్గొని ప్రసంగించారు. ఆయా సమావేశాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పన్నెండు వందల మంది యువకులు, విద్యార్థుల బలిదానాలతో సోనియమ్మ దయతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరుతో మాయ మాటల చెప్పి అధికారంలోకి వచ్చిన కేసిఆర్10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను మంచివి అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ప్రజల జీవితాలను నాశనం చేశారని తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యమని మోడీ కి కార్పొరేట్ కంపెనీల మీద ఉన్న ప్రేమ దేశ ప్రజల మీద లేదని అన్నారు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అంటే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే పార్టీ అని, గతంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూ పంపిణీ, ఉపాధిహామీ, తదితర అనేక ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కొత్త పాత తేడా లేకుండా సమష్టిగా కార్యకర్తలు పట్టుదలతో కష్టపడి పని చేసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను భారీ మెజార్టీ తో గెలిపించాలని పార్టీకి సేవలు చేసిన కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీ అని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేసి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు దగ్గరగా ఉండి పని చేయాలని సూచించారు.

ఈ ఎన్నికల్లో కార్యకర్త పనితీరును బట్టే భవిష్యత్‌లో ప్రాధాన్యత ఉంటుందని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నా అండ ఉంటుందని ఎంఎల్ఏ శ్రీ రేవూరి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరం సునందా సుధాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్లు పర్వతగిరి రాజు, కంచె రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, టౌన్ ప్రధాన కార్యదర్శి అలువాల రవి,కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు డా.పి శ్రీనివాస్ యూత్ కార్యదర్శి తనుగుల సందీప్,బరుపట్ల కీరితి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మార్పుకోసం బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి



నవతెలంగాణ-నడికూడ

గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం మీద అధికారం చలాయించిన బీజేపీ, బీఆర్ఎస్ 90 శాతం జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణిచివేయడం జరిగిందని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రముఖ ఆర్థిక సామాజికవేత్త ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నడికూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయం సాధించుకుందాం కేంద్రంలో మార్పు కోసం బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడిద్దాం అనే కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులపాలు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఓడించారు. కుటుంబ ఆధిపత్య నియంతృత్వ దోపిడి పాలన కొనసాగించారని, అలాంటి ప్రజా వ్యతిరేక పాలకులను ఓడించాలని పరకాల నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫోన్ టాపింగు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జాలు చేసి ప్రభుత్వ ధనాన్ని దోచుకుని అనేక దందాలకు పాల్పడ్డ కుటుంబం నాయకత్వం వహిస్తున్న ఆ పార్టీని మరోసారి ఓడించాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరిచిన ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో ఉన్నాయని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవ చేశారు. ప్రజలకు జీఎస్టి పేరుతో డీజిల్, పెట్రోల్, గ్యాస్ మొదలగు నిత్యావసర వస్తువులపై విపరీతమైన పన్నులు పెంచి పేదల నుండి ప్రతి నెల 2 లక్షల పదివేల కోట్ల రూపాయలు వసూలు చేసి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టిందని, దేశంలో 8 లక్షల పేద రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ వ్యవసాయాన్ని సంక్షోభం నుండి కాపాడలేకపోయారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వలేకపోయారని వెంకట్ నారాయణ ఆందోళన చెందారు. దేశంలో 40శాతం సంపద 10 శాతం కూడా లేని ధనవంతమైన జనాభాకు మాత్రమే చెందిందని దేశ ఆదాయంలో ఒక్కశాతం కూడా లేని ధనవంతులైన కార్పొరేట్లకు దేశ సంవత్సరాదాయంలో 25శాతం చెంబుతున్నదని తీవ్రమైన ఆర్థిక అసమానతులకు దారి తీసిన మోడీ పాలనను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రంలో అధికారం కొరకు మాత్రం బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు (హిందువులు) కావాలి కానీ మోడీ ప్రభుత్వానికి మాత్రం గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర కార్పొరేట్ సంస్థలే ఆత్మీయులని కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు పేద ప్రజలపై పన్నుల భారం మోపి వందలాది బిలినియర్లను తయారుచేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మార్చినట్టుగానే కేంద్రంలో కూడా ఈసారి ప్రభుత్వాన్ని మార్చుడం ద్వారా మాత్రమే పేద ప్రజలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వెంకట్‌నారాయణ హితవు పలికారు. ఈ సమావేశంలో పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఐదు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు బీసీలకు జనగణ చేస్తామని తగిన విధంగా బీసీల రిజర్వేషన్ కోటా పెంచుతామని హామీ ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ఓట్లు వేయడానికి మాత్రమే హిందువులు కావాలి గాని అభివృద్ధికి మాత్రం గుజరాతీలు మోడీ అంబానీలు ధనవంతులు మాత్రమే శిరోధార్యం అని మోడీ గత పాలన తెలియజేస్తు ందన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ చందా మ ల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, బొమ్మ చంద్రమౌళి, నార గాని కుమారస్వామి, వాంకే రాజయ్య, ఈర్ల చిన్ని, తాళ్ల నవీన్, లింగంపల్లి బిక్షపతి, నారగాని ఐల య్య, రావుల సురేష్, అట్లెంబాబు, పుట్ట శ్యామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ఎండి సాబీర్‌కు ప్రమాదవశాత్తు తలకు తీవ్రంగా గాయం అయింది. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం డబ్బులు లేకపోవడంతో కాళేశ్వరం, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, యువత, వ్యాపార స్తులు ప్రతి ఒక్కరూ తోచినంత సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గాంధీ హాస్పిటల్‌లో వైద్యం నిమిత్తం మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, దుద్దిళ్ళ శ్రీనుబాబు ఫోన్‌లో డాక్టర్లతో మాట్లాడి ఆపరేషన్ చేయించారు. దీంతో వారికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నాగపెల్లి గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-మహాదేవపూర్

రాబోవు ఎంపీ ఎలక్షన్స్ దృష్ట్యా మహాదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం పోలిస్‌స్టేషన్ పరిధి నాగేపల్లి గ్రామంలో ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తుల తో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎలాంటి గొడవలు,కొట్లాటలు, దురుసు ప్రవర్తనలకు పాల్పడవద్దని అన్నారు. ఒకవేళ పాల్పడితే కేసులు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. గుడుంబా విక్ర యిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో సమస్య ఉంటే పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి గడువు పొడిగింపు : కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉన్న తేదీని మే 10 వ తేదీ వరకు పొడిగిస్తూ ఎన్నికల సంఘంమ బుధవారం ఉత్తర్వులు జారీ చేసి7 నట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ నియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కేంద్రంలోని జడ్పి ఎస్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూతులో విధులు కేటయించిన సిబ్బంది 10 వ తేదీ వరకు కొనసాగాలని పేర్కొన్నారు. ఎప్పటి లాగే ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బాలేట్ వినియోగానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలని అన్నారు. విధుల నిర్వహణలో ఉల్లంఘన జరిగితే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోని హెల్ప్ డెస్క్, విధులు నిర్వహించే సిబ్బంది యథావిధిగా విధులకు హాజరుకావాలని స్పష్టం చేశారు.

వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

పోస్టల్ బాలేట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 108 భూపాలపల్లి నియోజకవర్గ పరిదిలో ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని అన్నారు. నియోజకవర్గంలో 2245 మందికి పోస్టల్ బాలేట్ జారీ చేశామని 4వ రోజున 431 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుండి జరుగుతున్న పోస్టల్ బాలేట్ ఓటింగ్ ప్రక్రియలో 8వ తేదీ వరకు 1893 (84.32) మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 10వ తేదీ వరకు ఎన్నికల సంగం పొడిగించినందున ఆయా శాఖల అధికారులు పర్యవేక్షణ చేసి నూరు శాతం పోలింగ్ జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఓటర్లు చివరి తేదీ వరకు వేచి యుండక ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎప్పటి లాగే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉన్నట్లు అయన తెలిపారు.



ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలి

బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి

నవతెలంగాణ-పలిమెల

ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి అన్నారు. బుధవారం పలిమెల మండలంలోని పంకెన, మోదేడు, తదితర గ్రామాలను ఆమె సందర్శించి మహిళలతో ముచ్చటించారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ఎవ్వరు మోసపోవద్దని ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇంతవరకు అమలు చేయలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానని మోసం చేశారని అన్నారు. రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ,పెన్షన్ల పెంపు, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని లిమాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మళ్లీ ఓట్లు అడగడానికి వస్తుందని అన్నారు. ఎవ్వరు మోసపోయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయవద్దని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలే నేటికీ ప్రజలకు అందుతున్నాయని, సరైన సమయంలో రైతు బంధు, రైతు బీమా అందించిన ఘనత కెసిఆర్‌దే అని అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆదిరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు చంద్రకళ, మేకల రాజక్క, తదితరులు పాల్గొన్నారు.

సకల ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి శ్రీజతో కలిసి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, తాహసిల్దార్లు విజయభాస్కర్, రవిందర్, శివకుమార్, జగదీశ్వర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఈసీ అక్కసుతో రైతులపై బీజేపీ కుట్రలు : మంత్రి దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈసీ అక్కసుతో రైతులపై బీజేపీ కుట్రలు చేస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేసిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకి ఓటువేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని మండలంలోని కొయ్యూర్‌లో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు యాసంగిలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన సమయం కంటే ముందే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందన్నారు. ఈసీ ఎలక్షన్ ని అస్రంగా చేసుకొని బీజేపీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకుండా కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ నల్ల చట్టాలను తీసుకవచ్చి రైతులను నట్టేట్ట ముచ్చే కార్యక్రమం చేసిందని, పోరాటం చేసిన రైతులను పొట్టన పెట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకో వాలని రైతు భరోసాతో రైతుల ఖాతాలల్లో డబ్బులను జమ చెయ్యడం జరిగిందని అన్నారు. ఈసిని అడ్డం పెట్టుకొని బీజేపీ పార్టీ రైతుల ఖాతాలో జమ అయినా సొమ్మును నిలిపివేసే కార్యక్రమం చేస్తుందని, ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రైతులకు సంబందించిన ఎరువులు ,పనిముట్లకు ఎలాంటి సబ్సిడీ లేకుండా చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీ లలో మిగిలిన వాటిని ఎలక్షన్ కోడ్ తర్వాత అమలు చేస్తామన్నారు. కేంద్రం బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసగించిందన్నారు. గత కేంద్రం బడ్జెట్ లో ఉపాధి హామీ పథకాన్నీ నీరు గార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పటం, బీసీ,ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్ లను మారుస్తామన్న వాస్తవం కదా అని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన లాల్ శర్మను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే దేశ స్థాయిలో కూడా అన్ని వర్గాల వారికీ మేలు చేసే కార్యక్రమం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌంట్ డౌన్ !



ప్రచారానికి మిగిలింది 3 రోజులే

క్యాంపెయిన్ జోరు పెంచిన ప్రధాన పార్టీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి గడువు కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలింది.పోలింగ్ కు 48 గంటల ముందే అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుంది. దీంతో ఈ నెల 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నెల 11న సాయంత్రం 5 గంటలతో ప్రచార పర్వానికి తెరపడనుంది. దీంతో అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ మంది ఓటర్లను కలిసేలా తమ ప్రచారం తీరును మార్చుకుంటున్నారు. ఇన్నాళ్ల నాయకులు, కార్యకర్తలు, సమావేశాలు, సభలు నిర్వహించిన ప్రధాన పార్టీలు ఇప్పుడు ప్రధాన పట్టణాలు,మండల కేంద్రాల్లో కార్నర్ మీగింగ్, రోడ్ షోలను నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఇంటింటా ప్రచారం నిర్వహించేందుకు లోకసభ ఎన్నికల్లో విలుపడదు. పెద్దపల్లి లోకసభ నియోజవర్గ పరిధిలో ప్రధాన పార్టీల ప్రచారం విస్తతంగా ఉండడంతోపాటు ఏడు అసెంబ్లీ సెగమెంట్లు ఉన్నాయి.దీంతో తక్కువ సమయంలో ఎక్కువ మందితో మమేకం అయ్యేలా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు ఉదయాన్నే చెరువుల్లో పనులకు వెళుతున్న ఉపాధిహామీ కూలీల వద్దకు చేరుకొని తమ అభ్యర్థికి ఓటు వేయాలని కూలీలకు చల్లా ప్యాకెట్లు, మంచినీళ్లు,అరటి పండ్లు పంపిణీ చేస్తూ ఓటు వేయాలని అభ్యర్తిస్తున్నారు.



వంశీకృష్ణను భారీ మెజార్టీతో ఆదరించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ- మహాదేవపూర్

మండలంలోని మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు ఎడపల్లి రాపల్లి కోట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలతో గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎండలు అధికంగా ఉండడంతో ఉపాధిహామీ కూలీలకు మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య ఎడపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగా ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పాక్స్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, యూత్ అధ్యక్షులు కటకం అశోక్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు పరుస్తారని తెలిపారు గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, పాక్స్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్,ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్,మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, వరప్రసాద్,హుస్మాన్, నాగరాజు, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మెట్టుపల్లి గ్రామపంచాయతీలో పార్లమెంటు ఎలక్షన్లో భాగంగా ఉపాధి హామీ కూలీలతో మాజీ సర్పంచ్ లోకుల పోసక్క ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం చేపట్టారు. గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు. మాజీ ఉపసర్పంచ్ పూర్తి పోశాలు, మాజీ వార్డు సభ్యులు ములుకల రవీందర్ రెడ్డి, మొగిలి లక్ష్మక్క, శంకరయ్య, కావేరి, సమ్మయ్య రజిత, మాజీ వార్డు సభ్యులు పోటు జగన్ రెడ్డి యూత్ సభ్యులు పిట్టల శేఖర్ దాసరి దేవేందర్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో బిఆర్‌స్ ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం మహాదేవపూర్ మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాళేశ్వరం మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి పాల్గొని పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఇసుక క్వారీ డైలీ కూలీల వద్ద బుధవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనంతరం పుస్కుపల్లిలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. కాళేశ్వరం గ్రామానికి యాభై లక్షల రూపాయలతో రోడ్లు వేయడం జరిగిందని, ఆరు గ్యారంటీ లు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. జిల్లా మండల గ్రావమ, నాయకులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలి

మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్ధతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ భవిష్యత్తు కోసం మే 13న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో గెలువాలని చూస్తున్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ పాలనను ఎండగట్టేందుకు, విద్వేష పూరితమైన కుట్రలతో రాజకీయాలు చేస్తున్న మోడీ బీజేపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, టౌన్ ప్రసిడెంట్ కూరతోట రాకేష్, మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ తోట సుధాకర్ పాల్గొన్నారు.

అలాగే అన్నారం గ్రామంలో ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు పంతకానీ సడవలి ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమునూరు జక్కయ్య, నీళ్ల జీవన్, జాడి శ్రీశైలం సోదండి బానయ్య, మంచినీళ్ల మొండయ్య, ఇరుగు రాల శ్రీనివాస్ పోచయ్య, మంచినీళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



చిట్యాలలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య తో సహా 40మంది కాంగ్రెస్ లో చేరిక

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. చిట్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ఆధ్వర్యంలో చిట్యాల మండలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, మాజీ సర్పంచ్ పుల్లూరి రమాదేవి సతీష్ , వార్డు సభ్యులు కందుల రమ రమేష్, పులి రజిత రవీందర్, లాండె శివాజీ, మాజీ ఉపసర్పంచ్ గుండ రవీందర్, సాంబశివరావు, పుల్లూరి శ్రీధర్, పిట్టల సాంబయ్య, గోల్కొండ రాజు, జెట్టి మచ్చాలు, జెట్టి రాము, పుల్ల శైలేందర్, ముష్క దేవేందర్, పుల్ల దేవేందర్, పుల్ల అశోక్, శనిగంటి శ్రీకాంత్, పిట్టల రాయమల్లు, తుమ్మల వీరస్వామి, సతీష్, జిట్టి సమ్మయ్య జిట్టి ఐలయ్య మాస్ నర్సింగరావు, అకం నరసయ్య, గోల్కొండ సతీష్, కెక్కర్ల మల్లికార్జున్ మర్రి బిక్షపతి, గుర్రపు నరసయ్య, పార్టీ నాయకులతో కలిసి చిట్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు భారీ మెజార్టీని చ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు), కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ్ నర్సింహారెడ్డి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యం ,టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ, నాయకులు, రత్నాకర్ రెడ్డి, ఓరం సమ్మన్న, దెబ్బేట అనిల్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , గంగాధర్ రవీందర్, తదితరులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక బీజేపీని ఓడించాలి

సీపీఐ(ఎం) ములుగూపట్టణ కార్యదర్శి కొర్ర రాజు

నవతెలంగాణ - ములుగు

ప్రజా వ్యతిరేక బీజేపీని ఓడించంచాలని సీపీఐ(ఎం) ములుగు పట్టణ కార్యదర్శి కొర్ర రాజు పిలుపునిచ్చారు. ములుగు ముఖ్య కార్యకర్తల సమావేశం సమావేశం రూప్‌సింగ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని చిత్తుగా ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజా సంపదను మొత్తం ప్రైవేటుపరం చేస్తోందన్నారు. దేశంలో నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం కార్మికుల కష్టాలు చెప్పలేని రీతిలో పెరిగిపోయాయాన్నారు. పదేండ్ల మోడీ పరిపాలనలో ఈ కష్టాలన్నీ తీరాలంటే ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులు గెలవాలన్నారు. మహబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాంనాయక్‌కు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, ఎంపీ ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుంజా రమేష్, కొడపాక చంటి, తోకల రవి, తదితరులు పాల్గొన్నారు.



అవినీతిలో కూరుకుపోయిన బీజేపీ : ప్రజాసంఘాలు

నవతెలంగాణ - ములుగు



'అవినీతిలో కూరుకుపోయిన బీజేపీ' అనే పుస్తకాన్ని ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ప్రజా సంఘాలు ఆవిష్కరించాయి. ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, తాజా మాజీ సర్పంచ్ ఎండి అహ్మద్ పాష పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, బీజేపీ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని, పీఎం కేర్స్ ఒక పెద్ద కుంభకోణం అని, సమాచార హక్కు చట్టంను అపహాస్యం చేసిందన్నారు. ఎన్నికల బాండ్లను చట్టబద్ధం చేసిన అవినీతికర ప్రభుత్వం బీజేపీ అన్నారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం ద్వారా చనిపోయిన వారి పేర్లపైన దోపిడీ చేశారన్నారు, మైనార్టీల పేరు మీద సైతం దోపిడీ జరిగిందన్నారు, ఆదాని, అంబానీల కోసం బీజేపీ ప్రభుత్వం చట్టాలను కూడా సవరిస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించడం జరిగిందన్నారు. అవి యాజమాన్యాలకు లాభం చేకూరే విధానాలు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, ఎయిర్ లైన్స్, పోర్టులు, గనులు, రైల్వేలను సైతం, ప్రైవేటీకరించడం అంటే ఇంతకంటే దోపిడీ విధానం ఏముందన్నారు. ఒకప్పుడు ప్రైవేట్ రంగాన్ని ప్రభుత్వ రంగంగా మార్చేవారు, కానీ నేడు ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుకరించే దిశగా ప్రయాణిస్తున్నారు అన్నారు. ఎన్నికల బాండ్లను తీసుకురా వడం వల్ల, మాకు చందాలు ఇవ్వండి, మీరు ఎంతైనా సంపా దించుకోండి అన్నట్లు ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని, బీజేపీ అభ్యర్థులను ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కైరి మొగిలి, ఎండి, అంకూష్, ఇనుముల సుధాకర్, రాంజీ, గండి కుమార్, సిపిఐ నాయకులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.